ప్రజాశక్తి

Vol. 2, no. 18

(May. 12, 1943)

బెజవాడ, 1943

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 18

(May. 12, 1943)

Bejavāḍa, 1943

Record no. 683

8 పేజీలు : 0-2-0

PRAJASAKTI

Regd. No. M. 4486.

:: సంపాదకవర్గం ::
మద్దుకూరి చంద్రశేఖరరావు
(సంపాదకుడు)
కంభంపాటి సత్యనారాయణ
పుచ్చలపల్లి సుందరయ్య
తమ్మెల వెంకటరామయ్య
చలసాని వాసుదేవరావు

ప్రజాశక్తి

అంతర్జాతీయ పార్టీకాబ
భారత కమ్యూనిస్టుపార్టీ
ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 2 | బుధవారం 12-5-43 బెజవాడ | సంచిక 18

భారత కార్మికోద్యమ చరిత్రలో నూతన ఘట్టం

20వ అఖిలభారత ట్రేడుయూనియన్ కాంగ్రెసు

కామ్రేడ్
సి. వి. కె. రావు

మన దేశంలోని పారిశ్రామిక కేంద్రాలలో నాగపూరు ఒకటి. జి. ఐ. పి. రైల్వే కార్మికులు, బట్టలమిల్లు కార్మికులు, యిక్కడ కేంద్రీకరింపబడ్డారు. మే 1, 2 తారీఖులలో అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు 20 వ మహాసభ ఇక్కడ జరిగింది. ఒక మూల రాజకీయ ప్రతిష్టంభన, యింకొకమూల కార్మికుల జీవిత పరిస్థితులు దుర్భరమగుట, వేరొకవైపు ఫాసిస్టు ప్రపంచ ప్రజల స్వాతంత్ర్యాన్ని నాశనం చేయ యత్నించుట. ఇటువంటి క్లిష్టపరిస్థితుల్లో అఖిలభారత కార్మికసంఘ ప్రతినిధులు నాగపూరులో సమావేశమయ్యారు. బొంబాయి, బెంగాలు, మదరాసు, ఆంధ్ర, కేరళ, మధ్యరాష్ట్రం, సంయుక్తరాష్ట్రం, పంజాబు, సింధు, అస్సాం, బీహార్ రాష్ట్రాలనుంచి 146 కార్మికసంఘాల తరపున 305 గురు ప్రతినిధులు వచ్చారు. ఇండియాలోని అన్ని పరిశ్రమలలోని కార్మిక ప్రతినిధులు హాజరయ్యారు. "మేడే"నాడు సభ కార్మిక నినాదాలతో మారుమోగింది.

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు అఫిలియేటు అయిన సంఘాలు మొత్తం 191. వాటిసభ్యుల సంఖ్య 3,69,803. వెనుకటి సంవత్సరం 182 యూనియన్లుమాత్రమే అఫిలియేటు అయినవి. ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు చరిత్రలో యింతమంది ప్రతినిధులు పాల్గొన్న సభ ఎప్పుడూ జరగలేదు. కార్మిక వర్గాన్ని ఏకముచేయ్యాలి, ప్రతిష్టంభనను తొలగించాలి, కార్మికుల హక్కులను నిలబెట్టాలి— ఇవి ప్రతినిధుల నెదుర్కొన్న ప్రధాన కర్తవ్యాలు.

ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో ఐక్యత

15 సంవత్సరముల క్రితం నాగపూర్‌లో అ. భా. ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు జరిగింది. అప్పటికీ, యిప్పటికీ ఉద్యమం ఎంతో వృద్ధి చెందింది. అప్పుడు ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో లేని ఐక్యత ఇప్పుడు సాధ్యమైంది. కమ్యూనిస్టులు అన్నిరాష్ట్రములలోనూ బలమైన యూనియనులు నిర్మించగల్గారు. ఇవి అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు అఫిలియేటు అయినవి. అ. భా. ట్రేడ్ యూనియన్ కాంగ్రెసులో కమ్యూనిస్టులు ఒక బలమైన గ్రూపు. క్రమశిక్షణ, సరియైన రాజకీయ దృక్పథము, గల్గిన గ్రూపు ఇదే. డెలిగేట్లలో వీరిసంఖ్య 167. వీరు 80 యూనియన్లకు ప్రతినిధులు. మిగతావి యన్.యమ్. జోషీ, కాకప్ప, బి. కె. ముఖర్జీ, లేబరుపార్టీ మొదలైనవారివి. ఐక్యతలేనివి. వీరు ట్రేడ్ యూనియనిస్టులుమాత్రమే. కమ్యూనిస్టులతో నిసలైన ట్రేడ్ యూనియనిస్టు లందరూ ఏకీభవించారు. కమ్యూనిస్టులకు బలమైన మెజారిటీ ఉన్నప్పటికి, ట్రేడ్ యూనియన్ ఐక్యతను సాధించగల్గారు. మిగతా మైనారిటీ గ్రూపుల ప్రాతినిధ్యాన్ని ట్రేడ్ యూనియన్ కాంగ్రెసులో ఉంచగల్గారు. "కమ్యూనిస్టులు లేనిదే ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఒక పార్సు అయ్యేది" అన్నవాక్యంమహాసభలో మారుమ్రోగింది.

ఆంధ్రరాష్ట్ర ప్రాతినిధ్యం

ఆంధ్రరాష్ట్రంలో 7 యూనియనులు అ. భా. ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు ఎఫిలియేట్ అయినవి. ఆంధ్రరాష్ట్ర మునిసిపలు & లోకలుబోర్డు పనివారల సంఘం, ఆంధ్రరాష్ట్ర ప్రెస్ పనివారల సంఘం, గూడూరు డివిజను మైకావర్కర్ల యూనియను, చీరాల ఇ. యల్. టి. డి. పుగాకు వర్కర్ల సంఘం, బెజవాడ పి. డబ్లియు డి. వర్కర్ల యూనియన్, విశాఖపట్నం పోర్టుహార్బరు వర్కర్ల యూనియన్.

తీర్మానాలు

సమావేశంలో, డాక్టర్ బెనర్జీ అధ్యక్షోపన్యాసం అయాక దరిదాపు 25 తీర్మానాలు ఆమోదించబడినవి. ముఖ్యమైన తీర్మానాలను కమ్యూనిస్టులు ప్రతిపాదించారు. కామ్రేడ్ బంకింముఖర్జీ మేడే తీర్మానమును ప్రతిపాదించాడు. కయ్యూరు కామ్రేడ్సుకు సంతాపమును ప్రకటించుతూ ఒక తీర్మానం తరువాత కార్మికుల హక్కుల గురించి తీర్మానాలు ఆమోదించబడ్డాయి. నావికుల హక్కులగురించి, జబ్బుల ఇన్సూరెన్సు, జూటు, రైల్వే, బట్టలు, గనులు, టీఎస్టేట్లు, పెట్రోలియం, బీడీ పనివారలు, ప్రాథమికోపాధ్యాయుల హక్కుల గురించి తీర్మానాలు చేయబడ్డాయి.

కార్మికసంస్థలమీద, వర్కర్లమీద, ప్రభుత్వంయొక్క నిర్బంధవిధానాన్ని నిరసించడమైంది. డిఫెన్సు న్యాలపట్ల ప్రభుత్వవిధానాన్ని నిరసిస్తూ, రాజకీయ ఖైదీలనందరినీ విడుదల చేయవలసిందిగా తీర్మానించబడింది. దక్షిణాఫ్రికాలోని భారతీయుల హక్కులకు భంగం కలుగచేసే ఆక్టుకు నిరసించడమైంది. రెడ్ఆర్మీని అభినందిస్తూ తీర్మానించబడింది.

ప్రభుత్వానికి, రైల్వే బోర్డుకు అ. భా. ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు రైల్వేపనివారలకు అధికధరల వేతనము రు 30/ చొప్పున యిస్తేనే కాని జీవితావసర ఖర్చుకు సరిపోదని హెచ్చరించింది. యిప్పుడు కొత్త స్కేలుప్రకారం రైల్వేబోర్డు యిస్తూన్న హెచ్చింపు ఏమాత్రమూ వర్కర్లకు సరిపోక, అక్కడక్కడ సమ్మెలు వాటంతట అవి బయలుదేరుతున్నవి. ప్రభుత్వము రైల్వేవర్కర్ల జీవితాన్ని గురించి తగినంత శ్రద్ధ తీసుకోకపోతే, పరిస్థితులు విషమించును. అందువేత రైల్వేమెన్సు ఫెడరేషను కోరిన కోర్కెలను ఆమోదించవలెనని ప్రభుత్వాన్ని, రైల్వేబోర్డును కోరడమైంది.

జీవితావసర ఖర్చులు మితిమీరుటవల్ల కార్మికులు తిండికి యిబ్బంది పడుతున్నారు. దానికి కారణము యజమానులు, ప్రభుత్వము సరియైన శ్రద్ధ తీసుకోకపోవడము. అధికధరల వేతనములు యిచ్చినచోట్ల అవి సరిపోవడములేదు. ముఖ్యమైనచోట్ల సమ్మెలు చేస్తేనేకాని ఆ అధికధరలవేతనములు సహితం రావడంలేదు. ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రభుత్వాన్ని సరియైన అధికవేతనములు నిర్ణయించమనీ, లేనియెడల కార్మికులలో పరిస్థితులు విషమిస్తవనీ, హెచ్చరించింది.

ఆహార పదార్థాలు

ఆహారపదార్థాల కరువు మూలంగా క్లిష్టపరిస్థితి ఏర్పడింది. కాన అన్నిపార్టీలు, సంస్థలు ఏకమై ఆహారపదార్థాలను సరఫరా చేయించి అరాచకాన్ని, ఆకలిబాధను, నివారించాలి. ఆహారపదార్థాల కరువునకు కారణము, ప్రభుత్వం ధరలకూ, సప్లయికీ సరియైన సమన్వయం ఏర్పరచక పోవడమే కాకుండా, దేశములో ప్రజల విశ్వాసం చూరగొన్న జాతీయ ప్రభుత్వమును ఏర్పరచకపోవడము. అ. భా. ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రజల ఆహారకమిటీలద్వారా సరకులను సప్లయి చేయించుట, వ్యవసాయదారునికి సరియైన ధర నిర్ణయించుట ప్రజలకు అందుబాటులో నుండేటట్లు ఆహారపదార్థాల ధరలుంచేటట్టు చేయాలని కోరుచున్నది.

ప్రభుత్వం, ప్రజలతో సహకారం చేయకపోతే ఆహారపదార్థాల సమస్య పరిష్కారం కాదని ప్రభుత్వమును హెచ్చరించడమైంది. అన్నిపార్టీలు, సంస్థలు ఏకమై, ఆహారకమిటీలను స్థానికప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిందిగా అ. భా. ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కోరుచున్నది.

రేషనింగు

ఆహారపదార్థాల రేషనింగును గురించి ట్రేడ్ యూనియన్ సమావేశం ప్రభుత్వానికి యీ క్రింది సూచనలిచ్చింది :

1. ప్రజల కనీస అవసరాలేవో ముందుగా అంచనావేసి, ఆ అంచనా ప్రకారం ఒక్కొక్క వ్యక్తికి, లేక కుటుంబానికి, కావలసిన పదార్థాల మొత్తాన్ని నిర్ణయించాలి.

2. ప్రతివ్యక్తికి ఆహారపదార్థాలన్నీ అందుబాటులో ఉండే రీతిని వాటి ధరలు నిర్ణయించబడాలి.

3. రేషనింగ్ సక్రమంగా అమలుజరుపుటానికి, లేనిది తనిఖీచేయడానికి ప్రజాప్రతినిధులతో గూడిన ఆహారకమిటీలను ప్రభుత్వం గుర్తించాలి.

4. చిల్లరవ్యాపారస్థుల ద్వారా సరుకుల్ని అమ్మేవారి ప్రతి దుకాణదారుకు నిర్ణీతమైన కొనుగోలుదారుల సంఖ్యను నియమించాలి.

రాజకీయ తీర్మానము

దీనిమీద చర్చ జరిగింది. కమ్యూనిస్టుల తీర్మానానికి వ్యతిరేకంగా కాకప్ప వేరొక తీర్మానం తెచ్చాడు. కమ్యూనిస్టు తీర్మానము గాంధీజీ మొదలగు కాంగ్రెసు నాయకులను విడుదల చెయ్యాలనీ, జాతీయ ప్రభుత్వమును ఏర్పాటుచెయ్యాలనీ, కాంగ్రెసు—ముస్లింలీగ్ లమధ్యఐక్యత అవసరమనీ, మిత్రరాజ్యాలలోని కార్మికోద్యమాలు భారతీయుల హక్కుల నిలబెట్టుటకై వారివారి ప్రభుత్వాలమీద తగిన ఒత్తిడి తీసుకురావాలనీ హెచ్చరించబడింది. కాకప్ప తీర్మానం జాతీయప్రభుత్వస్థాపనకు హిందూముస్లిం ఐక్యతయొక్క అవసరాన్ని గుర్తించలేదు; ఒక పోరాటసిద్ధాంతాన్ని లేవదీసింది. వోటింగులో కాకప్ప తీర్మానం ఓడిపోయింది.

కమ్యూనిస్టుతీర్మానం ఓటింగుకు వచ్చింది. ఏ రాజకీయ తీర్మానానికైనా 3/4 మెజారిటీ ఉండాలనే రూలు ట్రేడ్ యూనియన్ కాంగ్రెసులో పూర్వమునుండి ఉంది. ఓటింగులో 424 వోట్లు అనుకూలంగానూ, 182 వ్యతిరేకంగానూ వచ్చినవి.• మెజారిటీ ప్రతినిధులు తీర్మానాన్ని ఆమోదించారు. కాని, పై పాతనిబంధన ప్రకారం 3/4 మెజారిటీలేదు. టెక్నికల్‌గా తీర్మానము త్రోసివేయబడింది. అయినప్పటికి, ట్రేడ్ యూనియన్ కాంగ్రెసులో కమ్యూనిస్టు తీర్మానానికి నూటికి 68 వోట్లు వచ్చాయంటే, ఏవిధంగా కమ్యూనిస్టుల రాజకీయ దృక్పథం బలపడుచున్నదో స్పష్టమవుతుంది. అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు సరియైన రాజకీయ దృక్పథ మిచ్చుటలో యిది ప్రథమ విజయము.

ఎన్నికలు

ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మొదటిసారి కమ్యూనిస్టు నాయకుడైన కామ్రేడ్ డాంగేను ఎన్నుకుంది. డాంగే కార్మికోద్యమంలో ఆరితేరిన నాయకుడు. మొత్తం 13 సంవత్సరములు జైలులో నిర్బంధింపబడ్డాడు. నూతన సంవత్సరముకు ఈ దిగువ కార్యనిర్వాహక వర్గము ఎన్నుకోబడింది: అధ్యక్షులు: కామ్రేడ్ డాంగే. ఉపాధ్యక్షులు: యన్. వి. సెన్. ప్రమాణిక్, బి. కె. ముఖర్జీ, జి. యం. ఖాన్, ఖుర్షాన్, గారలు ప్రధానకార్యదర్శి: యన్.యమ్. జోషి సహాయకార్యదర్శులు: కాంతాబలిరావు, యన్ యన్. మిరాజ్‌కర్, పాఠ్యే. కోశాధికారి : ఖేడ్గికర్.

రాబోయే మహాసభ కలకత్తాలో పెట్టుటకు నిర్ణయింపబడింది. ట్రేడ్ యూనియన్ రికార్డు (పత్రిక)కు సంపాదకవర్గంలో కామ్రేడ్సు డాంగే, మిరాజ్‌కర్‌లు తీసుకోబడ్డారు.

• నిబంధనావళి ప్రకారం, ఒక్కొక్క సంస్థకు ప్రాతినిధ్యం వహించే డెలిగేట్లందరి తరపున ఒకే డెలిగేట్ వోటు చేయవచ్చును.

ప్రజాశక్తి

బుధవారం 12-5-1943

రైల్వే కార్మికులపట్ల - అధికారుల మొండిప్రవర్తన

అఖిలభారత రైల్వే పనివారల ఫెడరేషన్‌తరఫున ఒక రాయబారవర్గం ఏప్రిల్ 26 వ తేదీని రైల్వేబోర్డును కలుసుకొని, ప్రతికార్మికునికి నెలకు కనీసం రు. 30 ల చొప్పున అధికధరల అలవెన్సు ఈయవలసిందనికోరగా, రైల్వేబోర్డు నిరాకరించింది.

ఫాసిస్టుల్ని సంహరించడానికి యుద్ధం ఇంకా కొనసాగుతూం డగానే, ఆహారపదార్థాల కరువువల్ల, దారుణమైన నిర్బంధవిధానం వల్ల, దేశంలో ఏర్పడిన మహాసంక్షోభం ప్రజల శారీరక-మానసిక శక్తుల్ని క్షీణింపజేస్తూండగానే, రైల్వేయజమానులు కార్మికులపట్ల అవలంబిస్తూన్న మొండిప్రవర్తన యావద్భారతదేశంలోని రైల్వే పరిశ్రమకు మహాప్రమాదాన్ని కల్గించుతోంది. ఆహారపదార్థాలను ఒకచోటునుండి మరోచోటికి రవానాచేసేది రైల్వే కార్మికులు. విమానదాడుల సమయంలో ప్రజల్ని వేగంగా, ప్రమాదం లేని చోట్లకు తీసుకువెళ్లేది రైల్వేకార్మికులు. సైనికులకు తమ వర్కు షాపులలో ఆయుధాలు తయారుచేసిపెట్టేది రైల్వేకార్మికులు. వాటిని రవానాచేసేది రైల్వేకార్మికులు. జాతీయ రక్షణలో రైల్వేకార్మికులపాత్ర ఎంతప్రధానమైనదో సర్. ఎడ్వర్డు బెంథాల్ (ఇండియా ప్రభుత్వంలో రైల్వేశాఖసభ్యుడు) సహితం గుర్తించాడు. "నెలకు సుమారు 400 స్పెషల్‌రైళ్లు నడుస్తున్నాయి. గతసంవత్సరంలో 1½ కోట్లటన్నుల మిలిటరీ అవసరాలు రవానా చేయబడ్డాయి. అనగా యుద్ధానికిపూర్వంకంటె 30 రెట్లు అధికం అన్నమాట" అని బెంథాల్ వివరించాడు. ఐనప్పటికీ, రైల్వే బోర్డు, ఇండియాప్రభుత్వం, రైల్వే కార్మికులయెడల అవలంబిస్తూన్న వైఖరి రైల్వేలను స్తంభింప జేస్తూంది.

1943—44 సంవత్సరానికి రైల్వేలమీద ఖర్చుకంటె ఆదాయం రు. 38 కోట్లు అధికంగా వచ్చినప్పటికీ, బడ్జెట్‌లో ఇండియా ప్రభుత్వం కార్మికులకు అధికధరల ఎలవెన్సుకై ఒక్క దమ్మిడీ కూడా ప్రత్యేకించలేదు. 1942 ఆగస్టులో రైల్వేకార్మికుల కీయబడిన ఎలవెన్సురేట్లు సముద్రంలో కాకిరెట్టవంటివి. రైల్వే కార్మికులందరినీ 3 జోన్లుగా విభజించి, 3 రేట్లు యిచ్చారు. నెలకు రు. 10-8-0 కంటె ఎక్కువ ఏ సందర్భంలోనూ ఈయ లేదు. వెంటనే రైల్వేకార్మికులు యజమానుల పంథాను ఖండిస్తూ, ఎలవెన్సును ఎక్కువచేయాలనీ, జోన్లపద్ధతిని విరమించాలనీ, బ్రహ్మాండమైన ఆందోళన లేవతీశారు. తీర్మానాలు, మహాసభల్లు, డెప్యుటేషన్లు, వర్షంకురిసినట్లు కురిశాయి.

కార్మికులఅసంతృప్తి యింకాతీవ్రరూపం దాల్చింది జి. ఐ.పి. రైల్వేలోను, బి. బి. అండ్ సి. ఐ. రైల్వేలోను, 20,000 మంది కార్మికులు సమ్మెచేశారు. జి. ఐ. పి., బి. బి. అండ్ సి. ఐ. రైల్వేపనివారలసంఘాలు సమ్మెచేయడానికి వోట్లిచ్చాయి.

కార్మికుల యీ ఒత్తిడికి రైల్వేబోర్డు లొంగి, ఫిబ్రవరి 1 వ తేదీనుండి (1943) ఎలవెన్సు రేట్లను హెచ్చిస్తూ ఒక ప్రకటన గావించింది. ఈసారి కార్మికులందరినీ నాలుగు జోన్లుగా విభజించి, రు. 16, రు. 14, రు. 11, రు. 8. చొప్పున ఎలవెన్సు యివ్వడానికి నిర్ణయించింది.

మార్చి 25, 26, 27 తేదీలలో 7 లక్షలమంది రైల్వే కార్మికుల తరఫున, అఖిలభారత రైల్వేపనివారలసంఘం సమావేశమై, యీ కొత్తరేట్లకు కార్మికులు సమ్మతించరనీ, నెలకు కనీసం రు. 30 ల చొప్పున కార్మికులందరికీ, ఒకే రేటుప్రకారం, ఎలవెన్సు ఈయాలనీ, ధరల పెంపుదలలో 100 కి ప్రతి 5 పాయింట్లకు రు. 1-8-0 చొప్పున అదనంగా ఈయాలనీ, తీర్మానించింది. మిలిటరీ యూనిట్లలోచేరిన కార్మికులకుకూడా ఈ రేటు ప్రకారం ఎలవెన్సు ఈయాలనీ, ప్రతి 100 మంది ఉన్న రైల్వే స్టేషనువద్ద ఒక చౌకదిపోను ఏర్పాటుచేయాలనీ, కూడా తీర్మానించారు.

యుద్ధానికి పూర్వంకంటె ధరలు 100 కి 200 కుపైగా పెరిగిపోయిన ఈ రోజులలో, కార్మికులు నెలకు రు. 30 ల చొప్పున అధిక ధరల ఎలవెన్సు కోరడం ఏమాత్రమూ ఎక్కువకాదు. అదీగాక, రైల్వే పనివారల సంఘం తొందరపడి కార్మికుల్ని సమ్మెకు ప్రోత్సహించనంలేదు. రైల్వేబోర్డు కార్మికుల కోర్కెను నిరాకరిస్తే, ఒక మధ్యవర్తిని (Adjudicator) నియమించవలసిందని ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. దేశ రక్షణపట్ల కార్మికులుచూపే ఆసక్తిలో యజమానుల అదుర్దా ఎన్నోవంతో, పాఠకులు ఊహించుకొనవచ్చు.

పైకోర్కెలను బలపరుస్తూ దేశంఅంతటా రైల్వేకార్మికులలో తీవ్రమైన ఆందోళన ప్రారంభమయింది. జి. ఐ. పి, బి. బి. అండ్ సి. ఐ., రైల్వే లైన్లలో, 14 చోట్ల కార్మికులు తమకిచ్చే జీతాలను తీసుకోకుండా అసమ్మతిని ప్రకటించారు. ఇంకా అనేక చోట్ల అకస్మాత్తు సమ్మెలువచ్చే పరిస్థితులేర్పడ్డాయి రాయలసీమ లోని ప్రజలు తిండిలేక మాడుతూంటే, అక్కడి వేలకొద్దీ రైల్వే కార్మికులు 'సి' 'డి' జోన్లలోనే చేర్చబడి, తక్కువ ఎలవెన్సుతో కాలం వెళ్లబుచ్చుతున్నారు.

ఏప్రిల్ 26 వ తేదీని కార్మికుల రాయబార వర్గానికి రైల్వే బోర్డు యిచ్చిన జవాబునిని ఆ సంఘ సభ్యులు తీవ్రంగా అసంతృప్తి చెందారు. దేశరక్షణచట్టంయొక్క 81వనిబంధనప్రకారం, కేంద్ర ప్రభుత్వం ఒక మధ్యవర్తిని నియమించవలసిందని కోరుతూ పై సంఘ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. కేంద్ర ప్రభుత్వమైనా పనివారల కోర్కెను అంగీకరించకపోతే, దేశం అంతటా రైల్వే సమ్మెలు వ్యాపించడంలో ఆశ్చర్యముండదు.

కామ్రేడ్ జోషీ చెప్పినట్లు, భారతదేశం ఆగస్టు 9 వ తేదీ నాడుఏస్థితిలో వుందో, కార్మికవర్గం యీ రోజున ఆ స్థితిలోవుంది. రైల్వేబోర్డు మనదేశ రక్షణతో ఆటలాడుతోంది. వెంటనే ఇండియా ప్రభుత్వం కనీసం మధ్య వర్తినైనా నియమించక పోతే, దేశరక్షణను మట్టిపాలుచేసినదౌతుంది. దేశంలో సమ్మెలు వ్యాపిస్తే, వాటికి బాధ్యులు తామే అవుతారు. ఆ సమ్మెల ఆధారంతో జపాన్ ఏజంట్లు బలపడతారు.

ఈ ప్రమాదాన్ని తప్పించడానికి ప్రజాసామాన్యం రైల్వే కార్మికుల కోర్కెలను బలపరచుతూ, ప్రభుత్వం మీద తీవ్రమైన ఒత్తిడి తేవలసియుంది. కార్మికులు, వారి నాయకులు, ఇంత వరకు ఎంతో ఓపిక వహించారు. సమ్మెలు వ్యాపించకుండా జాగ్రత్త వహించారు. కాని, అగ్ని పర్వతం బ్రద్దలయేటట్లుంది. ఈ పరిస్థితిని మార్చగలశక్తి మన దేశ ప్రజలలోనే వుంది. అన్ని ప్రజాసంస్థలు, అన్ని రాజకీయ పార్టీలు, వెంటనే ముందు కొచ్చి, దేశాన్ని మహాప్రమాదంనుండి కాపాడే నిమిత్తం, ఐక్యతతో, కార్మికుల కోర్కెలకై ఆందోళన చేయవలసిందని కోరుతున్నాం. ఆలస్యం అమృతం విషం.

రైల్వే కార్మికులకు మాహెచ్చరిక యేమంటే: మీలో ప్రతివారు సంఘంలో సభ్యులుగా చేరండి. తొందరపడి అకస్మాత్తు సమ్మెలకు దిగవద్దు. మీ సంస్థ నాయకత్వాన నిర్మాణయుక్తంగా, కట్టుబాటుతో, ఐక్యతను సాధించండి. ట్రాట్‌స్కీ వాదులు, రాయిస్టులు, ఫార్వర్డుబ్లాకువారు, పన్నే పన్నాగాలలో పడవద్దు. మీ హక్కులకై మీరు గావించే పోరాటానికి ఎంత యెక్కువ మంది ప్రజా సామాన్యంయొక్క సహకార సానుభూతులను సంపాదించ గల్గుతారో, అంత త్వరగాను, సులభంగాను, మీరు విజయం సాధించగల్గుతారు.

పొగాకు పన్ను

ఇండియా ప్రభుత్వంచే యిటీవల గావించబడిన పొగాకు చట్టంవల్ల రైతులకు, పొగాకు వ్యాపారస్తులకు, పొగాకువృత్తిదారులకు పేద ప్రజలకు విశేషంగా నష్టంకలుగుతోంది.

దీని ప్రకారం, రైతు పొగాకు క్యూరు అయినవెంటనే పన్ను చెల్లించడం గాని, లేదా బాండెడ్‌వేర్‌హౌసులో పెట్టడంగాని, చేయాలి. పన్ను చెల్లించి తన స్వంతయింట్లో ఉంచుకున్నా, దాంచు వ్రాసి ఇవ్వాలి. అయింటి ఇతర భాగాలలో ఏమేమి ఉన్నదీ, వివరాలివ్వాలి. సామాన్య రైతు బాండ్లు వ్రాసి యిచ్చుటకు హామీదార్లను తెచ్చుకోవటం దుర్లభం. జూన్ 30 తరువాత పల్లిక్ బాండెడ్‌వేర్‌హౌసులో ఉంచవలెనుట, అదనంగా అద్దెలభారంతో రైతునుకృంగదీయడమే కనుక, యీ పద్ధతిని ప్రభుత్వం రద్దుచేసి, దానిస్థానే, రైతు తన స్టాకును ఎక్కడ ఎంత ఉంచినదీ అధికారులకు తెలియపరుస్తే చాలునని విధించాలి రైతు తన పొగాకును అమ్ముకొనేవరకూ తన యింట్లో ఉంచుకున్నప్పుడు, బాండ్లు వ్రాసి యివ్వవలెననే నిబంధన ఉండకూడదు.

రైతు నాటుపెంచునది మొదలు, సరకును అమ్ముకొనే వరకూ అనేక రకాలైన లెక్కలుంచాలని చట్టంలో శాసించబడింది. మన దేశంలో 100 కి 90 మందికి పైగా రైతులకు చదువురాదు. అట్టివారికి యీ నిబంధన ఎంతైనా బాధకరం. కాబట్టి, ప్రతి రైతుకు లైసెన్సును ఉచితంగా యిచ్చి, పండిన పొగాకు ఎంత అయినదీ తాక్క మదింపును ఆఫీసువారికి తెలియపరిస్తే చాలునని సవరణ చేయవలసివుంది.

పొగాకును స్వయంగా క్యూరుచేసుకొన్న రైతు, దాన్ని అమ్మబోయేటప్పుడు 10 రోజులు ముందుగా తెలియపరచి, ఆఫీసరు నిర్ణయించిన పన్ను చెల్లించాలనీ, అట్లా చెల్లించనిచో రు 1000 జరిమానా, 6 నెలల శిక్ష విధించబడుతుందనీ, లేక సరుకుమొత్తం స్వాధీనపర్చుకో బడుతుందనీ, చట్టంలో ఉంది ఆ పదిరోజులలో సొమ్ముదొరక్క రైతు పన్ను చెల్లించలేకపోవచ్చును. కాబట్టి, జరిమానా - 6 నెలల శిక్ష నిబంధనను తొలగించవలసి వుంది.

ప్రభుత్వం పొగాకుమీద పన్ను విధించడంలో తూకాన్నిబట్టి, పొగాకు ఉపయోగాన్ని బట్టి, పొగాకును అనేక గ్రేడ్లుగా విభజించి ఒక్కొక్క గ్రేడుకు పౌను 1 కి రు 1-12-0 మొదలు 0-1-0 వరకూ పన్ను విధించారు. ఇందువల్ల కొన్నిరకాల నాసి పొగాకుమీద, ముఖ్యంగా చుట్టలకు వాడబడు ఎండువర్జీనియాపై కూడా, పౌను 1 కి 0-6-0 చొప్పున పన్ను పడింది పైగా ఈ పొగాకు రకాలలో వచ్చేసుల్లి, బూర, ముక్క, మొదలైనవాటిని తూకంనుండి మినహాయించలేదు. ఎక్కువ నాసిరకం పండు గుల్లకుకూడా హెచ్చుపన్ను పడుతుంది. కాబట్టి, రకాన్నిబట్టి, ధరను బట్టి పన్నువిధించాలి పన్నుభారం అధికమై, అసలు ఉత్పత్తికే దెబ్బ తగలకుండా ప్రభుత్వం యీక్రింది సవరణలను చేయాలి.

సవరణలు

పొగాకు సరుకుయొక్క కనీస—గరిష్ఠ ధరలను నిర్ణయించాలి. ఈ అక్టు అమలులోకి రాకపూర్వం, అనగా ఫిబ్రవరి 1943 కి పూర్వం ఉన్న ధరలు కనీసధరలుగా నిర్ణయించబడాలి. ఏరకం పొగాకుమీద అయినా ధరనుబట్టి పన్ను విధించాలి. అక్టులోవున్న పన్నురేట్లను అధిక ధరల పొగాకుపై విధించబడినవిగా పరిగణించి, ఆ యా ధరల కను గుణ్యంగా తక్కువరకం పొగాకుమీద తక్కువపన్ను విధించాలి

ఒకపర్యాయం పొగాకుమీద పన్ను విధించబడిన తర్వాత చుట్టలమీద మళ్లీ పన్ను విధించుట అన్యాయం. ఇందువల్ల ముఖ్యంగా దెబ్బతినేది జీవితంలో ఒకే ఒక విలాసవస్తువుగా చుట్టను ఉపయోగించు పేద ప్రజలు, చిన్నచిన్న వ్యాపారస్తులు కాబట్టి చుట్టలపై పన్ను ఉండరాదు.

మన మద్రాసు రాష్ట్రంలో పొగాకుపై యిదివరకే పొగాకుపన్ను, అమ్మకపు పన్ను, మార్కెటింగు ఫీజు, ఉన్నాయి. వీటికితోడు, ఇండియా ప్రభుత్వం విధించిన కొత్త పన్ను రైతును మరింత క్రుంగదీస్తుంది. కాబట్టి, ఇండియాప్రభుత్వం మద్రాసు ప్రభుత్వానికి, మార్కెటింగ్ బోర్డులకూ, యీపన్నువల్ల వచ్చే ఆదాయంలోనుండి విరాళా లివ్వాలి. మద్రాసు ప్రభుత్వం తన పొగాకు పన్నును, మార్కెటింగ్ ఫీజులను రద్దుచేయాలి.

రైతుల ఆధీనంలో లేని కారణంవల్ల సరుకు నష్టమైనప్పుడు కలెక్టరు విచక్షణపై పన్ను మినహాయించబడునని చట్టంలో వుంది. తప్పనిసరిగా మినహాయించాలని ఉండాలి.

సరుకును ఒక వేర్‌హౌసునుండి మరొక వేర్‌హౌసుకు మార్చినప్పుడున్నూ, ఒకరు మరొకరికి అమ్మినప్పుడున్నూ, ఈవిధంగా అనేకసార్లు స్టాంపుడ్యూటీ తగులుతుంది. ప్రభుత్వం ఈ అక్టును ప్యాసుచేయుటలో ఆదాయం వచ్చుటకై (రూ. 10½ కోట్లు) ఈ ఎక్సైజుడ్యూటీని విధిస్తున్నామని చెప్పింది. కాని, అధికమైన యీస్టాంపుడ్యూటీలు పైఉద్దేశానికి భిన్నం. ఈవిధంగాను, కేవలం ఇండెమ్నిటీ బాండులను వ్రాసి యిస్తే సరిపోవునని సవరించాలి.

రైతులు తమ సొంతఉపయోగానికై ఒక్కొక్కమనిషి సంవత్సరానికి 24 వీశెల పొగాకు నిల్వచేసుకొనే హక్కు ఉండేటట్లు అక్టులో సవరణ చేయబడాలి

పొగాకు పండిన మరుసటి సంవత్సరం జూన్ 30 కి తర్వాత పన్ను చెల్లించని రైతు తన స్వంత ఇంటిలో ఉంచుకోరాదనే నిబంధనను తొలగించాలి. దీనివల్ల రైతులు అనవసరమైన బాడుగలు, అద్దెలు, తగులు తాయి.

సరకును క్యూరింగు చేసిన ప్రదేశంనుండి మరొకచోటికి తీసుకొని వెళ్లినపుడు యివ్వబడు టి. పి. 3 ఫారాలన్నింటికీ లెక్క చెప్పకపోతే, రు 2000 లు జరిమానా విధించబడునని యున్నది. గట్టి ఇండ్లు—ఏర్పాటులు లేనట్టి, చదువురానట్టి, రైతులు యిందువల్ల విశేష నష్టాన్ని పొందుతారు. అందువల్ల యీ శిక్షకు సంబంధించిన క్లాజును తొలగించాలి.

పై సవరణలను అక్టులో ప్రవేశపెట్టునట్లు ప్రజాసంస్థలన్నీ ప్రభుత్వం మీద ఒత్తిడి తేవలెనని కోరుచున్నాం.

—ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ తీర్మానంలోని ప్రధాన భాగాలు.

[పై తీర్మానంతో మేము ఏకీభవించుచున్నాం. 28-4-43 సంచికలో ప్రచురించబడిన సంపాదకీయానికి బదులు యీ వ్యాసమే సరియైనదని పాఠకులు గ్రహించవలెను.

—సంపాదకవర్గం.]

చిన్న కథ

★ వీరమరణం ★

రష్యన్‌మూలం
కె. సిమొనావ్

శత్రు శ్రేణులకు వెనుక ప్రదేశం. గాలి తీవ్రంగా వీస్తూంది. తెరిపిలేకుండా మంచు కురుస్తూంది. భూమంతా మంచుతో కప్పేసి వుంది.

రష్యన్ సౌక్కట్లు ఒక పనిని పూర్తిచేసుకొని, తిరిగి తమ పటాలంవైపు వెళ్తున్నారు కొండల నిండా మంచే. అందుచేత వారు మోకాళ్లపై దేకుతుకుంటూ [illegible] వస్తూంది జర్మన్లు వారిని వెంట తరుముతున్నారు. ఆకొండల్లో, దట్టంగా వున్న అరణ్యంలో, ఇప్పుడు కనుపించిన బాట, మరోక్షణానికి మాయమయిపోతూంది. అయినా జర్మన్లు, తోడేళ్ళలాగా వారి వెంట తరుముకొస్తున్నారు

• • •

వచ్చిన పని బాగానే జరిగిపోయింది; ఆ సౌక్కట్లు తమ కర్తవ్యాన్ని నెరవేర్చారు. కాని, లెఫ్టినెంట్ ఎర్మొలావ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఎన్నోసార్లు [illegible] మెత్రువానితో తప్పించుకున్నాడు, ఎర్మొలావ్. కాని, ఈసారి తుపాకి దెబ్బకు [illegible] అతని రెండు మోకాళ్లూ విరిగి పోయాయి. విలువునా నేలకూలిపోయాడు. మోచేతులపై ఆనుకొని దాహం అడిగాడు. రెండు గుటకలు వేసి, చితికిపోయిన తనకాళ్ళను, అర్థక్తపుమడుగును, చూసుకున్నాడు. తన స్థితిని గ్రహించుకున్నాడు. తన పక్కన వదిలిపొమ్మని మిత్రులను కోరాడు.

అతని కోరిక న్యాయమయినదే నని మిత్రులు గుర్తించారు. కాని, మాతృదేశ విముక్తికోసం, ప్రాణాలకు తెగించి జరిపిన లెక్కలేని సాహసకృత్యాల్లో, తమ కామ్రేడ్—చేతులార అతన్ని ఎలా విడిచిపోగలరు? దళాధిపతి ఉత్తరువుమీద, ఐదుగురుచొప్పున వంతుల వేసికొని ఎర్మొలావ్‌ను మోసుకొనిపోవడం ప్రారంభించారు.

• • •

వేటకుక్కల్లాగా జర్మన్లు తరుముకొస్తున్నారు. వెనుక కావలావుంచిన సౌక్కట్లు మరతుపాకులతో జర్మన్లను అడ్డగిస్తున్నారు. ఇలా రెండుగంటలు గడచింది. మన సౌక్కట్ల ప్రయాణం పడిగా సాగటంలేదు. జర్మన్లు దగ్గరపడుతున్నారు. పరిస్థితి ప్రమాదకర మవుతూంది.

ఎర్మొలావ్ దళాధిపతిని దగ్గరకు పిలిచాడు "పనిచేసే విధం ఇదికాదు. ఇలా అయితే, మీరు అంతా నాశనం చేస్తారు. నన్ను మోస్తూ ఆలస్యంచేయడం నిజంగా ద్రోహం" అని కోపంతో, అర్చితంగా చెప్పాడు. అతనికన్ను మూతలుపడ్డాయి. మరేమీ అనలేక పోయాడు.

దళాధిపతి అంతా అర్థంచేసుకున్నాడు "ద్రోహం" అనే మాటను ఉద్దేశపూర్వకంగానే ఉపయోగించాడని గ్రహించాడు. ఎర్మొలావ్, తన కోరికప్రకారం చేయమనకోడానికే అంత కఠినంగా చెప్పాడని అతనికి తెలుసు.

కాని, అతికఠోరమైన ఆ కోర్కెను నెరవేర్చడం ఎలా?

తప్పదు—వేరే దారిలేదు. రాతిబండలతో నిండిన ఒక కొండను దాటగానే, ఎర్మొలావ్‌ను దించమని దళాధిపతి ఉత్తరువిచ్చాడు. మంచుపైన దేరా సర్దిపరచి, అతనిని కూర్చోబెట్టారు. తక్కినవారి సంచులన్నీ పూడుస్తూ సాగిపొమ్మన్నాడు దళాధిపతి వారు వెళ్ళిన తరువాత తన సంచిని విప్పి, ఆహారమున్న డబ్బీని పైకి తీశాడు. కత్తితో మూత తెరచి, ఎర్మొలావ్‌కి ఎడమప్రక్కగా, చేతికందేలా ఉంచాడు. ఎర్మొలావ్ రివాల్వరును పైకితీసి, కుడిచేతికి అందుబాట్లో ఉంచాడు.

ఎంతో వినయంతోను, ప్రేమతోను, ఎర్మొలావ్ దళాధిపతిని తేరిపారచూచాడు. అతను పటకటప్పలో లాగా రాతికి ఆనుకొని కూర్చున్నాడు. దళాధిపతి కూడా ఆ వీరుని మనసార, తుదిసారి చూచాడు. "ఇంక సెలవు" అని చేతిని అందించాడు. ఎర్మొలావ్ గట్టిగా కరస్పర్శచేశాడు.

• • •

దళాధిపతి కలవరపడుకొని, వెనుదిరిగి చూడకుండా వెళ్ళిపోయాడు; చూస్తుండగానే ఆ మంచులో కలిసి పోయాడు. తాను జీవించి వుండగా చూచిన కడసారి వ్యక్తి అతనే అనుకున్నాడు ఎర్మొలావ్.

ఎర్మొలావ్ బాధ మితిమీరిపోతూంది. భరించలేక ప్రాణం తీసుకోవాలనుకున్నాడు. కాని, త్వరలోనే జర్మనులు అక్కడికి రావచ్చును వారిని పట్టుకుండానే చనిపోవటమా, అనుకున్నా డాయోధుడు. తనింకా బ్రతికుండి బాధపడుతున్నాడనే చింత ముందుపోతున్న తనమిత్రులకు కలుగకుండా చేయడంకోసం, రివాల్వరు తీసి ఒకసారి గాలిలోకి పేల్చాడు. మిత్రులాశబ్దం విని అంతా అయిపోయిందనుకుంటారని ఆలాచేశాడు.

ఇక జర్మనుల నెదుర్కోడానికి సిద్ధపడ్డాడు. సులభంగా రివాల్వరును కాల్చగలశక్తి తనకింకా వున్నందుకు మురిసిపోయాడు. మళ్ళీ రివాల్వరు తీసి, మంచులో నుంచి పైకి పొడుచుకొనివచ్చిన ఒక మొక్కకు గురిచూచాడు అతని చేయి ఏమాత్రమూ వణకలేదు.

మంచు కురుస్తూనేవుంది. తెల్లగా మంచువలె పాలిపోయిన మేఘాలతో ఆకాశం ఆవృతమైవుంది. సంధ్యచీకట్లు అలుముకొంటున్నాయి.

ఇక కొద్దిసేపటికి జర్మను లక్కడికి చేరుకొంటారని సౌక్కట్లకున్న అనుభవంతో ఎర్మొలావ్ అంచనా వేశాడు. వారెంతదూరంలో వుండగా తనను చూడగలుగుతారనేదే ఇప్పు డతని ప్రశ్న. 30 గజాలలో వుండగా తాను గురిచూచి కొట్టగలడు. మంచు ఇంకా ఇలాగే వుంటుందో వుండదో, అని ఆకాశంవైపు చూచాడు.

• • •

అత డొక్కడే, ఒంటరిగా వున్నాడక్కడ. తనకు సాయపడగలవా రెవ్వరూ లేరు. కామ్రేడ్సుగాని, మిత్రులుగాని, తండ్రిగాని ఎవ్వరూ లేరు.

తండ్రి—ఇప్పుడెక్కడున్నారో తన తండ్రి! సైన్యాధిపతి కంపకంలో వుండగా తన తండ్రిని కడసారి చూచాడు. కండ్లు మూసుకొని, ఆదృశ్యం జ్ఞాపకం తెచ్చుకున్నాడు సిగరెట్టు పీలుస్తూ, ఫిరంగుల లక్ష్యలను పరీక్షిస్తున్నాడు — సౌక్కట్లు సరిగా పనిచేయడం లేదని కోపంతో, తలెత్తకుండానే విసుక్కుంటున్నాడు తన తండ్రి. ఆదృశ్యమంతా కళ్ళకు కట్టినట్లయింది. గతనెలలో సౌక్కట్లు శత్రు ఫిరంగిస్థానాలను నాలుగింటిని కనిపెట్టారు, ఎర్మొలావ్ తన కర్తవ్యాన్ని నెరవేర్చాడని తండ్రికి తెలుసు. అందుకు తండ్రి సంతృప్తి చెందాడనీ, అయినా కుమారునియెడల తన కున్న ప్రేమను లోలోపలే దాచుకోవడంకోసం తండ్రి అలా విసుక్కున్నట్లు నటిస్తున్నాడనీ ఎర్మొలావ్‌కి తెలుసు.

తండ్రికి తనకూ మధ్య జరిగిన అనేక సంఘటనలు ఎర్మొలావ్ కళ్ళముందు తేలిపోతున్నాయి తాను కుర్రవాడుగావున్నప్పుడు ఒకనాడు గుర్రంపైనుంచి పడ్డాడు. తండ్రి కొంచమైనా విచారాన్ని వెల్లడించలేదు. పైగా చీవాట్లు పెట్టాడు. సైనికపాఠశాలలో తండ్రి ఉపాధ్యాయుడుగా వుండేవాడు. ఒకనాడు ప్రాక్టీసులో కొడుకు తండ్రిని ఓడించాడు. అంతకు మునలాడెంతో మురిసి పోయాడు. ఆనాడు భోజనసమయంలో, తల్లినిపిలిచి, రెండుగ్లాసుల్లో ఇద్దరు మగవారికి ద్రాక్షసారా వుంచమని చిరునవ్వుతో చెప్పాడు. తండ్రి తనని ప్పుడూ కట్టుబాట్లలో వుంచేవాడు ఇతరుల ఎదుట ఎప్పుడూ చీవాట్లు పెట్టేవాడు పొగడటం చాల అరుదు ముఖం యెదుట ఎన్నడూ మెచ్చుకోలేదు. పైకి ఇలా వున్నా, తనంటే తండ్రికి ఆగాధమైనప్రేమ అని ఎర్మొలావ్‌కి స్పష్టంగా తెలుసును.

ఎర్మొలావ్‌కి జీవితంలో అంతిమ ఘడియలు ఇక ఎన్నోలేవు ఆసమయంలో తన తండ్రి ప్రేమ జ్ఞప్తికి వచ్చింది తల్లిమీదకూడా ప్రేమే కాని, ఆమె ప్రియమైన చేతులుగాని, అలసట తెలిపే ఆమె చిరునవ్వుగాని, విచారంతో ఉన్నప్పుడు గుంటలుపడే ఆమె కండ్లుగాని—ఇవేవీ అతని కపుడు జ్ఞాపకం రాలేదు. అదంతా ఎంతోకాలం క్రింద గడచిపోయిందిగానూ, ప్రస్తుతం జరిగేదానితో ఏలాంటి సంబంధం లేనిదానిగానూ, తోచింది. ఇప్పుడు తండ్రిని జ్ఞాపకం చేసుకోవడంలో ఎంతో గొప్పతనం వుంది

ఈనాడు, కాళ్ళు దుర్భరమైన బాధ కలిగిస్తున్నా లక్ష్యపెట్టక, చేతిప్రక్కన రివాల్వరు పెట్టుకొని శత్రువును చంపడంకోసం కాచుకొని వుండగల్గుతున్నాడంటే—అదంతా తన తండ్రి తన కిచ్చిన శిక్షణ ప్రభావమే. అందుకే, ఆ అఖరు ఘడియల్లో ఎర్మొలావ్‌కి తండ్రి జ్ఞప్తికి వచ్చాడు.

• • •

ఆకస్మిక దాడు నెదుర్కోవలసి వస్తుందనే అలోచన ఎర్మొలావ్‌కి కొత్త కాదు. అత నిదివరకు పదకొండుసార్లు స్కౌటుపనిమీద శత్రు సంస్థల్లోకి వెళ్లాడు. నాలుగేళ్లవయసునుంచి తండ్రితో సైనిక శిబిరాలకు వెళ్తుండేవాడు తాను గుర్రంపైనుంచి పడినప్పుడు తండ్రి విచారించలేదు; తండ్రిని [illegible] తనను మెచ్చుకున్నాడు. [illegible] వీరమరణానికి గురి కాబోతున్నానని [illegible] తండ్రి తెలిసే వుంటుందనుకున్నాడు

కండ్లు తెరచి ఎర్మొలావ్ అన్నివైపులా చూశాడు. మంచు ఎప్పటిలాగానే కురుస్తూంది. అతని [illegible] మంచులో మునిగిపోయి వున్నాయి తాను [illegible] పిల్లవాడినయినా అనుకున్నాడు [illegible] తాను పండుకున్నట్లు, తనపైన వున్నది [illegible] తన తల్లినప్పి కప్పినట్లు [illegible] పట్లు, భావించుకున్నాడు.

రక్తస్రావం మూలాన ఎర్మొలావ్‌కి కాళ్లు [illegible] అచేతనమయింది. మగతరాకుండా చేసుకోవాలి. లేకపోతే జర్మన్లకోసం కాచుకొని వుండడం [illegible] అవుతుంది. అందుకోసం, చితికిపోయిన కాలును కొంచెం గా కదిల్చాడు. భీకరమైన నొప్పి కలిగి మగత పటాపంచలైపోయింది.

• • •

ఎర్మొలావ్ చెవులొగ్గి జాగ్రత్తగా వింటున్నాడు కుడివైపున కొండపైనుంచి ఏదో కదలిన శబ్దం వినిపించింది. "భలే! భలే! ఎంతవేగంగా [illegible] చిక్కుతూంది!" అని సంతోషించాడు, [illegible] డబ్బీని బోర్లించి, కుడి మోచేతి కింద ఆన్చుకున్నాడు. దానివల్ల చెయ్యి ఎత్తుగాను, స్థిరంగాను వుంది. శబ్దం ఇంకా దగ్గరకు వచ్చింది. [illegible] నిశ్శబ్దంగా, చాల తొందరపాటుగా, వస్తున్నారు [illegible] మరి. తాను ఒంటరిగా ఉన్నాడే! ఇంకా ఇద్దరు కామ్రేడ్సు వున్నట్లయితే ఎంత మజాగా వుండేది!

"ఇక అంతా ఒక నిమిషంలో ముగిసిపోతుంది. ఏమి జరిగిందో ఎవ్వరికీ తెలియదు. ఆఖరుకు నాన్నకూడా తెలియదు," అని ఎర్మొలావ్ అనుకున్నాడు. "నాన్నా, వింటున్నావా!" అని అరవాలనుకున్నాడు.

ఎర్మొలావ్ తన మోచేతిని డబ్బీమీద గట్టిగా ఆనించాడు. జర్మన్లు వస్తున్నబాట తనకు కొంచెం కుడివైపుగా పోతూంది. అందరికన్నా ముందు వస్తున్నవాడు తనను చూడకుండానే దాటిపోయాడు. రెండోవాడు గుర్రపురాతు దరించేకోటును తొడుక్కున్నాడు: తుపాకి భుజాన వేలాడుతూంది. కొంచెం వంగి నడుస్తున్నాడు అకస్మికంగా ఎర్మొలావ్ వైపు చూచాడు చూచి "హే" అని అరిచాడు. అరవడమే తడవుగా, ఎర్మొలావ్ గురిచూచి కాల్చాడు ఆ [illegible] కి ఎర్మొలావ్ చేయి డబ్బీమీదనుంచి జారిపోయింది. కోటంమీద మళ్ళా మోచేతిని డబ్బీమీద ఆనించాడు. ఈలోగా ఈ ప్రేలుడు, అంతకుముందు ఆ చచ్చిన జర్మనీవాడు అరిచిన అరుపు, వాడు కూలబడ్డ శబ్దం—ఇదంతా విని, ముందుకు పోయిన జర్మన్ వెనక్కి తిరిగి చూచాడు. వాడు అదావుడిగా తుపాకి ఊడదీయడంలో, అది కోటు బెల్టుకు పట్టుకుంది. అలాంటప్పుడు వాడిని సునాయాసంగా కాల్చేయవచ్చును. కాని, ఎర్మొలావ్ అపని చేయలేదు. వాడు మెడ పట్టి తొలగించుకొని, తుపాకి చేతిలోకి తెచ్చుకొని, గురిచూచేవరకు, ఎర్మొలావ్ దీరోచితంగా వ్యవధి ఇచ్చాడు. జర్మనీవాడు కాల్చబోయే సమయంలో ఎర్మొలావ్ వాణ్ణి కాల్చేశాడు. వాడి చేతిలోనుంచి తుపాకి కూలిపోయింది: దానితోపాటు వాడూ రెండడుగులు వేసి కూలిపోయాడు. వాడి చేతులు ఎర్మొలావ్ కాళ్లకు తాకుతున్నాయా అన్నంత దగ్గరగా వున్నాయి.

• • •

లోయ అవతలనుంచి ఎన్నో రూపాలు దగ్గరకువస్తున్నట్లుగా కనుపించింది. అవన్నీ ఏదో లీలగా కనిపిస్తూ వుంది. ఎర్మొలావ్‌కు క్రమంగా స్మృతితప్పిపోతూంది. ప్రాణాలతో అతను జర్మన్ల చేతుల్లో పడదలచుకోలేదు ఆఖరు గుండు తనకోసమే వినియోగించుకోవాలి. అదే తన జీవితంలో ఆఖరు ఘడియ.... అమ్మ జ్ఞాపకం వచ్చింది. తన జుట్టును, ముఖాన్ని తనివితీర, లెక్కలేనన్నిసార్లు ముద్దాడిన దృశ్యం కళ్లకు కట్టినట్లైంది.

తన రివాల్వరును ఎడమచేతి క్రిందుగా, గుండెకు గురి పెట్టాడు—ఆఖరు గుండు ప్రేలింది—ఆ అదురుకు చేయి జారి మంచులో పడింది. కాని, తుపాకి పట్టు మాత్రం వదలలేదు.

కరువు

వట్టికొండ రామకోటయ్య
(ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘం)

కరువు బాధకు తాళలేమన్నా!
ధాన్యాదులకును,
ధరలునధికం బాయెనోరన్నా!
మరుగుబెట్టి రైతునుండి
సరుకునంత షాహుకార్తన
పరము జేసుక గూడుసుండెను
కరువుగాకింకేమి యున్నది॥ కరువు॥

మూడుతవ్వల బియ్యమోరన్నా!
రూపాయి యొకటికి
కూడుమెట్లు దొరుకుమందన్నా!
మూడుతవ్వలు కందులంట
మూడు సోలలు గోధుమలు
మాడ కొన్నలు రెండుతవ్వెడు
నేడు నెయ్యి రెండు గిద్దలు॥ కరువు॥

పొట్టనిండా కూడులేదన్నా!
ఒకవేళ నన్నా
కట్టుబట్ట దొరకబోదన్నా!
కట్టుబట్టకు రోజురోజు
దిట్టముగను ధరలు పెరిగెను
పుట్టతుదకు ప్రాణమానము -
లెట్టునిల్చునో? తెలియకున్నది॥ కరువు॥

ఒక్కకూలీ రైతుగడనన్నా!
యీ షాహుకారులు -
దొక్కనమ్ముల నింపిరోరన్నా!
రొక్కమిచ్చి ధాన్యమడిగిన
నొక్కడైనను యివ్వడాయెను -
రెక్కవిరిచి పనులజేసియు -
దొక్కరెండుచు నుండవలెనా॥ కరువు॥

ధరలగంప్రోక్షేపినారన్నా:
తిరిగి ప్రభుత్వమె -
ధరలబెంచి కొన్నదోరన్నా!
ధరలబెంచి మోసగించి
సరుకునంతా లాగుకుంధిన
కరువుకొట్లకు షాహుకార్లు
దొరకనిచ్చుట దుర్లభంబు॥ కరువు॥

కరువుకొట్ల కిప్పించులాగన్నా!
యీ ప్రభుత్వాన్ని
పెరువకను మన మడుగవలెనన్నా!
కరువుకొట్లను బెట్టి బీదల -
అనుగుబాటుల దెలిసికొని ప్రతి
సరుకుస్వల్పపు ధరలకిచ్చి
కరువు బాధలనుండి దాటుడు॥ కరువు॥

★ మన రాజకీయాలు

బర్మాలో మళ్ళీ యుద్ధం ప్రారంభమయింది. కడపటి వార్తల ప్రకారం, బెంగాల్ సరిహద్దుకు సుమారు 30 మైళ్ళ దూరంలో వున్న బుతీదాంగ్ ప్రాంతంలో జపాన్ సేనలు ముందుకు తోసుకొస్తున్నాయి. అక్కడి బ్రిటిష్ స్థావరాలకు ప్రమాదపరిస్థితి యేర్పడిందని ఢిల్లీ ప్రకటన (8—5—43) తెల్పుతోంది. సాధారణంగా బ్రిటిష్ ప్రభుత్వాన్ని సమర్థించే "టైమ్సు" పత్రిక (లండన్) సహితం తన సంపాదకీయంలో అరకాన్ పోరాటంయొక్క ఫలితాలు ఎక్కువ ఆశాభంగాన్ని కల్గించుతున్నాయనీ, సార్వమైనంతత్వరలో మిత్రరాజ్యాలు ఎదురుదాడి ప్రారంభించవలసిందనీ, హెచ్చరించింది. పార్లమెంటులో గ్రావిల్ అను స్వతంత్రసభ్యుడు మాట్లాడుతూ, బర్మా రంగం "మన స్మృతిపథంలో లేని రంగం" అని వర్ణించాడు.

కత్తి విడిచి సాము!

బర్మారంగం యింత అసంతృప్తికరంగా పరిణమించడానికి కారణం ఏమిటి? ఆయుధబలం తగినంత లేకనా? కాదు. సైనికులు పిరికిపందలా? కాదు. దాలినంత విమానబలం లేకనా? అదీ కాదు. బర్మా—ఇండియా ప్రజల సహకారంతో నిమిత్తం లేకుండా, కేవలం మిలిటరీ బలంతోనే, జపాన్ సేనల నెదుర్కొనడం ప్రధాన కారణ మని చెప్పాలి. ప్రజాసహకారం లేనిదే సామ్రాజ్య సేనల్ని ఓడించడం, కత్తి విడిచి సాము చేయడం వంటిది. బర్మా పతనమయిన తరువాతకూడా సామ్రాజ్యవాదవర్గం ఈయదార్థాన్ని గ్రహించకపోవడం శోచనీయం.

"ఎక్కడున్నావు గొంగళీ?"

ప్రజల్ని నమ్మితే తమ సామ్రాజ్యం ఎక్కడ నాశనమవుతుందోనని వీరి భయం. కనుకనే మన దేశంలో రాజకీయ ప్రతిష్టంభనను అంతంచేసి, 40 కోట్ల మంది భారతీయుల్ని యుద్ధోన్ముఖులుగా చేయ సాహసించలేకున్నారు. ఇండియాలో వివిధరాజకీయపార్టీల నాయకులతో ప్రభుత్వం సంప్రతింపులు జరుపకూడదా? అని పార్లమెంటులో ఒక సభ్యుడడిగిన ప్రశ్నకు అమెరి (ఇండియామంత్రి) యిలా జవాబిచ్చాడు: "అట్టిసంప్రతింపులవల్ల సత్ఫలితాలు లభించుతాయని నే ననుకోను. అట్టి తక్షణచర్యకారకమైనసంఘటనలేవీ యీమధ్య జరగలేదు. జైలులోవున్న నెహ్రూతో పార్లమెంటు సభ్యులు ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపవచ్చునా? అని మరొకరు అడిగితే, నెహ్రూ కుటుంబంలోని వారికే అట్టి సౌకర్యం ఈయబడుతుందని జవాబు. లండన్‌లో నివసించే అమెరికన్ ప్రముఖులు కొందరు అమెరికన్ కమిటీ అడిగిన కొన్ని ప్రశ్నలకు జవాబిస్తూ, ఇండియా కార్యదర్శి యిలా అన్నారు: "గాంధీ ఇండియాలో అనేక నేరాలకు పాల్పడినాడని బ్రిటిష్ ప్రభుత్వం భావిస్తోంది. అవి ఇండియాదేశపు భద్రతకు నష్టదాయకం. కనుకనే యీమధ్య గాంధీని చూడడానికి ఫిలిప్సుకు (అమెరికా రాయబారి) అనుమతి నిరాకరించబడింది." ఎక్కడున్నావు, గొంగళీ? అంటే, వేసినచోటే ఉన్నానందిట. అలావుంది బ్రిటిష్ ప్రభుత్వం ఇండియా యెడల అవలంబిస్తున్న వైఖరి.

జపాన్‌దాడి జరిగితే

ఇటీవల మద్రాసు గవర్నరు చల్లని నీలగిరి కొండలలో విశ్రాంతి తీసుకొంటూ ఒక వార్‌కమిటీ సమావేశంలో యిలా ఉపన్యసించారు: "జపాన్ ఒక వేళ దాడికి ప్రయత్నించేస్తే, ఈ రాజధానిలో పోరాటానికి సిద్ధంగావున్న పెద్దసైన్యం, 100 కి 99 మంది ప్రజలు, జపాన్ సేనలకు చక్కని సన్మానం యిస్తారు." ప్రభుత్వ విధానం యిలాగే ఉంటే 100 కి 99 గురు కాదు సరిగదా, 100 కి యిద్దరయినా పోరాడేవారుండరు. కారణం యిది తమ యుద్ధమేనని ప్రజాభిప్రాయం భావించడంలేదు. ప్రజావిశ్వాసాన్ని చూరగొన్న జాతీయ నాయకుల్ని జైళ్ళలో పెట్టి, జాతీయోద్యమాన్ని నాశనంచేయ పూనుకట్టిన సామ్రాజ్యవాదులు భారతీయుల సహకారాన్ని పొందడం అసంభవం. కాంగ్రెసు ముస్లింలీగ్ మొదలైన రాజకీయపార్టీలతో కూడిన జాతీయప్రభుత్వం ఒక్కటే 40 కోట్లమంది ప్రజల్ని యుద్ధరంగానికి తీసుకురాగలదు.

"ట్యూనిస్‌లో కొండలు, గనులు స్వాధీనమయాయి

అలాగే అమెరీకూడా...."

— కామ్రేడ్ కంభంపాటి సత్యనారాయణ

"ఆకలి, ఆకలి, మండే ఆకలి!"

నిరంకుశాధికారులు రాజకీయ రంగంలో ఎంత దివాళాకోరువద్ధతి నవలంబిస్తున్నారో, ఆహారసమస్యను పరిష్కరించడంలో కూడా అంతే అసమర్థతను చూపుతున్నారు. ఇండియా ప్రభుత్వ సభ్యుడు, సర్ జోగేంద్రసింగ్, ఢిల్లీలో పత్రికా విలేఖరుల యెదుట ప్రసంగిస్తూ, గత సంవత్సరంలో పునాసపంట (ఖరీఫ్) 81 లక్షల యకరాలలోను, గోధుమ 10½ లక్షల యకరాలలోను, అధికంగా పండించబడినీ; ధాన్యం మిగులయింది ఇతరపంటలన్నీ సంతృప్తికరంగానే ఉన్నాయనీ, తెలియజేశారు. అయినప్పటికీ దేశంలో లక్షలాది ప్రజలు "ఆకలి, ఆకలి మండే ఆకలి!" అని హాహాకారాలు చేస్తున్నారు. దీని అర్థమేమిటి? పండిన ఆహారపదార్థాలను ప్రభుత్వం ఒక సక్రమమైన ప్లాను ప్రకారం ప్రజల కందజేయలేక పోవడమే. లాభాలకొరకు విల్వజేసే వ్యాపారస్థులపై తగిన చర్య తీసుకోవక పోవడమే. ధనికులూ - బీదలూ విల్వజేయడంవల్ల యీసమస్య క్లిష్టతరమౌతూందన్నాడు. మద్రాసుగవర్నరు ఈపద్ధతిని సమూలంగా నాశనం చెయ్యాలన్నాడు ఇందుకు ప్రజల సహకారం కావాలన్నారు. తాము సమస్యను సక్రమపద్ధతితో పరిష్కరించ పూనుకొంటే, ప్రజ లెందుకు సహకారం చెయ్యరు? బీదలుసహితం విల్వ చేసుకుంటున్నారనడం యదార్థానికి చాలాదూరం.

కర్నూలు తహసీల్‌దారు పంథా

కర్నూలు ప్రజలకు తిండిలేక, 4 సార్లు దోపిళ్ళు జరిగి నప్పటికీ, అచ్చటి స్థానికాధికారుల ప్రవర్తన ఏమాత్రమూ సంతృప్తికరంగా లేదు. కర్నూలు తహసీల్దారు పేరుకు రేషనింగ్ పద్ధతిని ప్రవేశపెట్టాడు. దానిప్రకారం ఒక్కొక్కనికి రోజుకు 0.8 0 విలువ గల బియ్యం కంటె ఎక్కువ అమ్మకూడదు. కాని, ప్రభుత్వోద్యోగులు మాత్రం రు 5 వరకూ పరుకును కొనుక్కోవచ్చు. ఈ వివక్షత ఎందుకు చూపబడిందో తెలువలేదు. ప్రభుత్వోద్యోగి యొక్క ఆకలి, సాధారణ మానవుని ఆకలికంటె 10 రెట్లు ఎక్కువ అని కర్నూలు తహసీల్దారు అభిప్రాయమా? ఇట్టి పంథా వల్ల ప్రజలసహకారం ఎలా లభించుతుంది?

ప్రజలకు తిండి సప్లయి చేయడంలో ప్రభుత్వ విధానం యిలా ఉంది ఇక గుడ్డ విషయంలో ఎలావుందో చూదాం. చౌకగా లభించే స్టాండర్డ్‌బట్ట ఉత్పత్తికి ఇండియాప్రభుత్వం ఒక స్కీము వేసింది. మద్రాసు ప్రభుత్వం చేనేత పారిశ్రామికులపట్ల ఎంతో ప్రేమ ఉన్నట్లు, మగ్గాలమీదనే చౌకబట్టను తయారుచేయిస్తామని ప్రకటించింది. ఈప్రకటన చూచి, మన చేనేత పారిశ్రామిక సంఘంవారు సంతసం వెలిబుచ్చారు. మద్రాసు ప్రభుత్వం త్వరలోనే మరోప్రకటన గావించింది. అందులో, తాము ఇండియాప్రభుత్వంతో సహకారం చేయకపోతే తగినంత చౌకబట్ట లభించదనీ, మగ్గాలమీద నేయబడు చౌకబట్ట ఖరీదు మిల్లు బట్టకంటె కొంచెం అధికంగా ఉంటుందనీ. అయినప్పటికీ ఇప్పటి ఖరీదుకంటె చౌకగా లభిస్తుందనీ, తెలియజేసింది. కాని, నేటి కరువు పరిస్థితుల్లో చేనేతబట్ట యొక్క ఖరీదు, మిల్లుబట్టకంటె ఎంత అధికంగా ఉన్నప్పటికీ, పోటీలో చేనేత పారిశ్రామికులు నిలువలేరు మార్కెట్టులో మిల్లుబట్ట, నేతబట్ట, సమానధర కమ్మబడాలని విధిస్తే తప్ప. చేనేత పారిశ్రామికులకు జీవనాధారం లభించదు నూలు ధరల కంట్రోలు విధానం కూడా చేనేత పారిశ్రామికులకు సహాయం చేసేదిగా వుండాలి నూలును అధిక ధరలకు కొని, బట్టను చౌకగా అమ్మడం సాధ్యంకాదు. అట్టి విధానం అవలంబించబడితేనే ప్రజాసామాన్యానికి చౌకబట్ట, చేనేత పారిశ్రామికులకు జీవనాధారం, లభిస్తాయి. చేనేత పారిశ్రామికులపట్ల మద్రాసు ప్రభుత్వం చూపే సవతితల్లి ప్రేమ ఇప్పు డందరికి వెల్లడి అయింది.

విపరీతమైన నూలుధరలు

కాని, మద్రాసు మిల్లుయజమానులు నూలు ధరలను విపరీతంగా పెంచేశారు. 10 పౌనుల బరువుగల యిరవై నెంబరు నూలు మే 7 వ తారీకున రు 19-4-0 నుండి రు 29 లకు, 40 నెంబరు నూలు రు 29 నుండి రు 45-12-0 కు, పెరిగిపోయింది. 60 నెంబరు, 80 నెంబరు కూడా యిలాగే విపరీతంగా పెరిగిపోయాయి. ఈవిధంగా మద్రాసు యూరపియన్ మిల్లు యజమానులు, టోకువ్యాపారస్థులు, అవలంబించుతూన్న కుతంత్రాలను మద్రాసు ప్రభుత్వం అరికట్టవలసి యుంది.

సామ్రాజ్యవాదులు ప్రజాప్రతినిధుల [illegible] లేనే ఇండియా పరిపాలనను కొనసాగించ [illegible] మని చెప్పుకోడానికి వైస్రాయి కౌన్సిల్ [illegible] వల రాజీనామా యిచ్చిన ముగ్గురు సభ్యులస్థానే [illegible] జులిహక్, ఎస్. బి. ఆరే, అశోక్‌కుమారరాయి, అను కొత్తసభ్యులు చేర్చుకోబడ్డారు. కాని, [illegible] వైస్రాయి చెప్పినట్లు ఆడవలసిన బుట్టబొమ్మలే [illegible] సంగతి మన దేశంలో తెలియనివారుండరు. [illegible] యంతో రాజకీయ ప్రతిష్టంభన పరిష్కార [illegible] దనే భ్రమ యెవరికీలేదు.

ఐక్యతకై అనుకూల శక్తులు

సామ్రాజ్యవాదులు మన దేశంలో అవలంబిస్తూన్న యీ నిరంకుశ విధానంవల్ల జపాన్ ఏజంట్లు బలం చేకూరుతుందనీ, జాతీయైక్యత అనేఆయుధం [illegible] సామ్రాజ్యవాదుల పంథాను చిత్తు చేయవచ్చుననీ, [illegible] శక్తులు క్రమంగా గ్రహిస్తున్నారు. సర్హద్దు గాంధీగా [illegible] గడాలకో మహమ్మద్ హుస్సేన్ ఆటా అను ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు యిటీవల జైల్లోనుండి విడుదల అయి, ఒక ప్రకటన చేశాడు. బాధ్యతగల యితర కాంగ్రెసు నాయకు లెందరో ముస్లిం జాతుల స్వయం నిర్ణయ హక్కును అంగీకరించి, ముస్లింలీగ్‌తో ఐక్యతను సాధించి, కాంగ్రెసునాయకుల విడుదలకై కృషి చేయవలసిందని విశ్వసిస్తూన్నట్లు ఆ ప్రకటనలో తెలియజేశాడు బర్హంపూర్ సెంట్రలుజైలులో నిర్బంధించబడిన అనేకమంది కాంగ్రెసువాదులు విధ్వంసక క్రియలకు వ్యతిరేకులనీ, నేటి పరిస్థితుల్లో జాతీయైక్యతా కార్యక్రమం ఒక్కటే దేశ స్వాతంత్ర్యానికి మార్గం అని విశ్వసిస్తున్నారనీ. ఇటీవల విడుదలయి వచ్చిన ఒక ఒరిస్సా కాంగ్రెసు దేశభక్తుడు తెలియజేశాడు. కాంగ్రెసు — ముస్లింలీగ్ ఐక్యతకై కమ్యూనిస్టుపార్టీ గావించుతున్న కృషిని ప్రశంసిస్తూ, ధుబ్రీ (అస్సాం) కాంగ్రెసుకమిటీఅధ్యక్షుడుగా ఉంటూవచ్చిన అబ్దుల్ రషీద్ ఆల్ పత్రికకు తెలియజేశారు. హిందూ మహాసభలో కూడా కొందరు తమ నాయకత్వం అవలంబించే పంథాయెడల అసంతృప్తిని ప్రకటిస్తున్నారు. హిందూమహాసభ నేడవలంబిస్తూన్న పాలసీని విడిచిపెట్టి, స్వాతంత్ర్య సంపాదనకై ఒక ఆచరణయోగ్యమైన కార్యక్రమం తయారుచేయవలసిందని కోరుతూ ఆగ్రా హిందూమహాసభ కాల తీర్మానించింది.

బ్రిటన్ అమెరికాలలో

మనదేశంలో రాజకీయ ప్రతిష్టంభన అంతమొంది, జాతీయ ప్రభుత్వం స్థాపించబడాలని బ్రిటన్-అమెరికాలలో కూడా అభివృద్ధికాముకులు వాంఛిస్తున్నారు. లండన్‌లోని ఎలెక్ట్రికల్ కార్మికసంఘంవారు, స్టాటిస్ యూనియన్ కాంగ్రెసువారు, పొగాకు కార్మిక సంఘ సభ్యులు, యిట్టి తీర్మానాలు గావించి తమ ప్రభుత్వానికి పంపించారు. ఇటీవల అమెరికాలో సందర్శనచేసి వచ్చిన మిస్ మార్గరైట్ (బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ యొక్క మాజీ అధ్యక్షురాలు) అమెరికన్ ప్రజాసామాన్యం బ్రిటిష్‌ప్రభుత్వంయొక్క ఇండియా పాలసీని వ్యతిరేకిస్తున్నారని తెలియజేసింది. భారతీయులకూ - బ్రిటిష్ ప్రభుత్వానికీ మధ్య అమెరికన్ అధ్యక్షుడు రాజీ కుదర్చవలసిందని కోరుతూ "అమెరికన్ రౌండ్ టేబిల్" అనేసంస్థ ఒక ప్రణాళికను పంచిపెడుతూంది. ఈనెల 6 వ తేదీని లండన్‌లో జరిగిన ఒక రాజకీయవిందుకు ఆహ్వానించబడిన శ్రీ దేవిస్ వంటి పార్లమెంటుసభ్యులు భారతదేశ స్వాతంత్ర్యాన్ని బ్రిటిష్‌ప్రభుత్వం గుర్తించాలని ఉపన్యసించారు బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక "డెయిలీవర్కర్" యీ క్రిందివిధంగా తన సంపాదకీయంలో రాసింది:

"ట్యూనిస్‌లో పర్వతాలు, గనులు, స్వాధీనమయాయి: అలాగే అమెరీని కూడా మనం లొంగతీయవచ్చు." దీన్నిబట్టి, బ్రిటన్—అమెరికాలలోని స్వాతంత్ర్య ప్రియులు భారతీయుల సహకారాన్ని ఎంతగా వాంఛిస్తున్నారో బోధపడుతుంది. ఇక్కడ మనం కూడా సంపూర్ణమైన జాతీయైక్యతను సాధించి, దాని ద్వారా అమెరీని లొంగతీసికోవాలి. అప్పుడే బర్మాలో పొంచియున్న జపాన్ సేనల్ని వెనక్కు తరిమివేయగల్గుతాం.

10—5—43

ప్రపంచ యుద్ధసమీక్ష

ట్యునీషియా యుద్ధం ముగిసింది

వెంటనే యూరప్‌లో యుద్ధం ప్రారంభించాలి

— కామ్రేడ్ తాపీ మోహన్‌రావ్

మొన్న ఏడవతేదీని ట్యూనిస్, బిజర్టా, నగరాలు మిత్రరాజ్య సేనల వశమయాయి. అమరునాడు పాన్‌డుఫాన్‌నగరం వీటి చేతికి చిక్కింది. శత్రు సేనలు దాంతరకు బాన్‌ద్వీపకల్పం (ట్యునిస్‌కి తూర్పునున్న మొన) లోకి పారిపోయాయని, మిగిలినవి చెల్లాచెదరయి, మిత్రరాజ్య సేనలమధ్య చిక్కుకున్నాయని వార్తలు 50 000 నాజీసైనికులు ఖైదీ లయారు. ఇంతత్వరగా ట్యునిస్, బిజర్టా, నగరాలు తమ వశమవుతాయని మిత్రరాజ్య సేనాధిపతులే అనుకోలేదు.

ఈ వారం ఆరంభంలో మాటూర్ నగరం అమెరికా సేనలవశమయింది. బిజర్టా, ట్యునిస్, టబుర్బా, నగరాలకు పోయే మార్గాలు కలిసేచోటు ఇది. దీని ఆక్రమణతో, ఆరంగంలోని అక్షరాజ్య సైన్యాల [illegible] వెనక్కి నెట్టివేయడం అయింది. బిజర్టా నగరం నిరాశ్రితమవడం, ట్యునిస్ నగరానికి ప్రమాదం స్పష్టం, జరిగింది. అదే సమయంలో ఉత్తరాన ఫ్రెంచిసేన ముందుకుపోతూ బిజర్టా నగరానికి 13 మైళ్ళ సమీపానికి చేరుకుంది. బిజర్టాకు దక్షిణాన [illegible] ఫెర్రీవిల్లి అనే ముఖ్యనగరం వీటి చేతిలో పడడానికి సిద్ధంగా వుంది, అప్పటికి.

కొంచెం దక్షిణంగా టబుర్బా అనే నగరం [illegible] బ్రిటిష్ ప్రథమసైన్యం, ఉత్తరం మరియు అమెరికన్ సైన్యాలు, కమ్ముకొని పోసాగాయి. [illegible] నగరం వీటి వశమయేలా ఉంది. [illegible] దక్షిణాన పాన్‌డుఫాన్‌దగ్గర జర్మన్ సేనలు [illegible] చెయ్యడం, మిత్రరాజ్య సేనలు వాటిని [illegible] జరుగుతూ వచ్చింది.

అప్పటికి ఆరంగంలో అక్షరాజ్యాలకు ప్రధానరక్షణ కోట అనదగిన పర్వతశ్రేణిని మిత్రరాజ్య సేనలు చేధించాయి.

అప్పటి అంచనాలు

అప్పుడు బ్రిటిష్ సేనాధిపతి జనరల్ అలగ్జాండర్ తన సేనలకు ఒక ప్రకటన చేశారు. ట్యునీషియా యుద్ధం అంతిమ దశలో ఉందనీ, కడపటి యుద్ధాలు చాలా తీవ్రంగా, చాలాకాలం సాగుతాయనీ. అతన్నాడు. అప్పటికప్పుడే అమెరికా బ్రిటనులలో చాలమంది ప్రముఖులు, ట్యునీషియా యుద్ధం ఈ నెలాఖరుకు పూర్తి అవుతుందని అంచనాలు వేశారు.

ఇప్పుడు ట్యునిస్, బిజర్టా, నగరాలు రెండింటి ముందూ (ట్యునిస్ బ్రిటిష్ సేనలకు చిక్కిన 1/4 గంటకు బిజర్టా అమెరికా సేనల వశమయిందట) జర్మన్‌సేనలు ఎక్కడా ప్రతిఘటించి నిలవలేదు.

దీనినిబట్టి చూస్తే జర్మన్ సేనానాయకులు అక్కడ పేరుకి కొన్ని దళాలను ఉంచి, ప్రధాన సేనలను అదివరకే అక్కడనుంచి మరొకచోటికి తీసుకుపోయినట్లు కనబడుతుంది. ఈ ప్రధానసేనలు బాన్‌ద్వీపకల్పంలోకి పారిపోయాయనీ; బ్రిటిష్ ప్రథమసైన్యం వీటిని వెంటతరుముతూ అప్పుడే ఈద్వీపకల్పాన్ని చేరుకొందని వార్తలు తెలుపుతున్నాయి. టబుర్బా, పాన్‌డుఫాన్, రంగాల్లో కొంత శత్రుసైన్యం మిత్రరాజ్య సేనలమధ్య చిక్కుకుందనీ, బ్రిటిష్ అష్టమసైన్యం రంగంలో ఇంకొంత జర్మన్‌సేన ఉందనీ తెలుస్తూంది. ఇవి ఇంకెంతో కాలం మిగలవు. కాని, బాన్ ద్వీపకల్పంలోని సేనలు తప్పించుకొనిపోకుండా చేయాలి. ప్రధాన శత్రు సైన్యాలను రూపు మాపినప్పుడే విజయం సంపూర్ణం కాగలదు.

స్టాలిన్ సందేశం

ట్యునీషియా విజయాలను అభినందిస్తూ స్టాలిన్ రూజువెల్టుకి, చర్చిల్‌కి, ఒక సందేశం పంపాడు. "ఈ విజయం సాధించినందుకు మిమ్మల్ని, మీ సేనల్ని అభినందిస్తున్నాను. ఇంకా క్రొత్తవిజయాలను మీరు సాధింతురుగాక." అని స్టాలిన్ సందేశం.

ట్యునీషియా యుద్ధం ముగిసింది. ట్యునీషియా తరువాత యూరప్‌లో రెండోరంగం అని రూజువెల్టు, చర్చిలు ప్రపంచానికి లోగడ చాటారు. "ట్యునీషియా యుద్ధంముగియడంతో మరొక భయంకర యుద్ధం ప్రారంభ మౌతుంద"ని జిరో మొదలైనవారన్నారు

ఈ మిలిటరీప్లానుల్ని కొనసాగించవలసిన సమయం వచ్చిందని స్టాలిన్ ఈ సందేశరూపంగా హెచ్చరించాడు.

ట్యునీషియాలో మిత్రరాజ్య సేనలు చక్కని విజయాన్ని సాధించాయి. కాని సిసిలీ, సార్డీనియా దీవుల్ని వశపరచుకొన్నంతవరకు మెడిటరేనియన్ రంగంలో పూర్తిపెత్తనం మిత్రరాజ్యాలకు లభించదు. ఇందుకు వెంటనే ఈ రెండుదీవులమీద దండయాత్ర ప్రారంభించాలి.

యూరప్‌లో

ఇంతవరకు రెడార్మీ విజయాలు ఆక్రమిత యూరప్‌లో ప్రజాఉద్యమాలకు ప్రాణవాయువులుగా ఉంటున్నాయి. ఇప్పుడు ట్యునీషియా విజయం, వెంటనే రెండోరంగం ప్రారంభమవుతుంది కదా అనే ఆశ, ఈ ఉద్యమాలను తప్పకుండా మరింత తీవ్రపరుస్తాయి.

ఈ ప్రజాపుద్యమాల భయం నాజీలనప్పుడే ఆవరించినట్లుంది. 18,40 ఏళ్ళలోపు ఫ్రెంచివారినందరిని జర్మనీకి పంపవలసిందని హిట్లరు లావల్‌ని ఆజ్ఞాపించినట్లు ఒకవార్త. మెడిటరేనియన్ తీర ప్రదేశాన్ని ఖాళీచేసి ఫ్రెంచివారందరూ వెళ్ళిపోవాలని నాజీ అధికారులు ఆజ్ఞాపించారట. నార్వేలోకూడా ఈవిధంగానే సముద్రతీరాన్ని ఖాళీచేయించి నాజీలు రక్షణసన్నాహాలు చేస్తున్నారట. హాలెండు దేశమంతటా మార్షల్ లా (సైనికశాసనం)ను అమలుజరిపారు.

సోవియట్ రంగంలో

పడమటి యూరప్‌లో పరిస్థితులు ఇలా ఉండగా అటు సోవియట్ రంగంలో కొత్తమటనలు ప్రారంభమవుతున్నాయి.

"రెడార్మీ సైనికులారా శత్రువుమీద తీవ్రయుద్ధాలు ప్రారంభం కానున్నాయి. వాటికి తయారుగా ఉండండి. మన సర్వసేనాని మార్షల్ స్టాలిన్ ఉత్తరువులను అమలుపరచండి." అని కొద్ది రోజుల క్రిందట మాస్కో రేడియో రెడార్మీకి ఒక సందేశాన్ని ప్రకటించింది.

రెడార్మీ అప్పుడే ఈ తీవ్రయుద్ధాలకు తొలి పలుకు పలుకుతూంది. ఉత్తరాన వెలికీలుకి నగరానికి నైరుతి దిక్కుగా సోవియట్ సేనలు విజృంభించాయి. ఈ విజృంభణవల్ల స్మొలెన్స్కు నగరానికి వెనుకనున్న జర్మన్ సప్లయి మార్గాలకు పెద్ద ప్రమాదం గలుగగలదు. ఇదివరకే సోవియట్ సేనలు ఈ నగరానికి తూర్పున మాటేసి ఉన్నాయి. ఇప్పుడు ఈకొత్త విజృంభణ ఫలితంగా స్మొలెన్స్కు రంగం రెడార్మీ అదుపులో చిక్కుకొంటుంది. అక్కడి నాజీ సేనలకు పలాయనమో, లేక సర్వనాశనమో, తప్పదు. తమ చేతికి చిక్కనున్న శత్రుసేనలను సోవియట్ సేనలు సాధ్యమయినంతవరకు విడిచిపెట్టవని బాగా తెలిసిన విషయమే.

ఇంకా ఉత్తరాన ఇల్‌మెన్ సరస్సు ప్రాంతంలో సోవియట్‌గస్తీ దళాలు ఎక్కువ చురుకుగా పనిచేస్తున్నాయి అంతేకాకుండా, లెనిన్‌గ్రాడ్ రంగంలో సోవియట్ ఫిరంగులు శత్రుస్థానాలను పిండి పిండి చేస్తున్నాయి. దక్షిణాన డొనెట్జ్‌రంగంలో బాలక్లాయాప్రాంతంలోకూడా గస్తీపని తీవ్రంగా సాగుతూంది

ఇది ఇలా వుండగా డొనెట్జ్ రంగం మధ్యప్రదేశంలో నాజీలు డొనెట్జ్ నదిని దాటడానికి తిరిగి ప్రయత్నించారు రెడార్మీ ఈప్రయత్నాలను విఫలంచేస్తూ నాజీలకు చాల నష్టం కలిగించింది.

నొవొరోసిస్కుమీదికి

గత సంవత్సరం కెర్చ్ ద్వీపకల్పంమీద నాజీలు దండయాత్ర ప్రారంభించి ఏడాది పూర్తి కావస్తూంది. ఈనాడు, క్యూబన్ రంగంలోని నాజీసేనలను నాశనంచేసి, త్వరలో తిరిగి కెర్చ్‌రంగం ప్రవేశించడానికి రెడార్మీ సిద్ధపడుతూంది నొవొరోసిస్కు రేవు పట్టణానికి ఆయువుపట్టులాంటి రైల్వే స్టేషన్, క్రిమ్‌స్కాయా, రెడార్మీ వశమయింది. దీనితోపాటు నొవొరోసిస్కు రక్షణకు జర్మనులు నిర్మించిన మొదటి శ్రేణి తుత్తునియలయింది. రెండవ రక్షణ వ్యూహంమీద రెడార్మీ అప్పుడే దాడి ప్రారంభించింది. మొత్తం మీద ఈరంగంలో విజయం ఇంకెంతో దూరంలేదు.

ఈవిధంగా లెనిన్‌గ్రాడ్ మొదలుకొని క్యూబన్ రంగం వరకు రెడార్మీ వేసవి విజృంభణకు తగిన స్థానాలను ఆక్రమించుకుంటూంది. ఈ లోగా సోవియట్ విమానదళాలు బ్రియాన్స్కు, పోల్టావా, ఓరెల్, డ్నిప్రోపెట్రోవ్‌స్కు, మొదలైన చోట్ల శత్రు స్థానాల మీద తెరపిలేకుండా బాంబులుకురిపిస్తున్నాయి.

నాజీల స్థితి

ఇటు తూర్పున ఏ క్షణాన రెడార్మీ తమ ప్రాణాలు తీస్తుందో అన్న భయం; అటు ట్యునీషియా తరువాత మిత్రరాజ్య సేనలు తమమీద ఎక్కడ విరుచుకుపడతాయో అన్న ఆందోళన—ఇదీఈనాడు నాజీల మానసిక స్థితి. ఈ స్థితిలో వున్న నాజీలకు దెబ్బమీద దెబ్బ, వ్యవధిలేకుండా తగిలాయంటే అతిత్వరలో సంపూర్ణ విజయం లభించగలదు. మెడిటరేనియన్‌లోని శత్రు స్థానాలమీద దండయాత్రతోపాటు, ఇటు పడమటి యూరప్‌మీద కూడా దాడి ప్రారంభమవడం ఇటు రెడార్మీ విజృంభణ—ఇవన్నీ కలిసి ఈవిజయాన్ని సాధించగలవు.

ఇటువంటిపరిస్థితు లేర్పడగలవనినాజీలప్పుడేబెదురుతున్నట్లుంది. ఈవిధంగా సర్వశక్తులు ఏకంకాకుండా చేయాలనే ఉద్దేశంతో వారు ప్రజాపక్షంలో చీలికలు తేడానికి కృషిచేస్తున్నారు. పోలెండు మంత్రివర్గంలాంటి ముఠాలు తమపక్షం పనిచేయడానికి సిద్ధంగావున్నా. ప్రజాశక్తులు ఆ ఆటలు సాగనివ్వవని గ్రహించారు నాజీలు. ఇప్పుడు ఇతరదేశ ప్రజల్లోనే సోవియట్ ప్రతికూలప్రచారం చేయడకోసం కృషిచేస్తున్నట్లుంది. సోవియట్ అధికారులు కైదీలైన సైనికులను వధించారని, దీనిమీద వ్యతిరేక ప్రచారంచేస్తున్నారని ఏవేవో కల్పించి ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి ప్రయత్నాలన్నీ నాజీల ఈనాటి దుస్థితిని మరింత స్పష్టం చేస్తున్నాయి; పోలెండు మంత్రివర్గం లాంటి విచ్ఛిన్నవర్గాలను తొలగించి, జిరో డిగాల్ ఐక్యసంఘటనను సాధించి, అన్నివైపులనుండి నాజీలమీద విరుచుకుపడడమే నేటి ప్రధానకర్తవ్యమని రుజువు చేస్తున్నాయి.

ఆసియాలో

ఇదే సమయంలో ఇటు జపానుమీద తగిన దెబ్బ తీయడానికి మిత్రరాజ్యాలు సిద్ధంకావాలి. పరిస్థితులను బట్టి చూస్తుంటే జపాను ఏదో పెద్ద ఎత్తుగడకు సిద్ధపడుతున్నట్లుంది. ఆస్ట్రేలియాలోవిడార్విన్ నౌకాశ్రయంమీద కొద్దిరోజులక్రిందట జరిగిన విమానదాడి, నానాటికి మితిమీరుతూన్న జపాన్ జలాంతర్గాముల అరాచకత్వం, తెరవెనుక జరుగుతూన్న రాజకీయ, మిలిటరీ సంరంభం—వీటిభావం మున్పష్టమే. పసిఫిక్కులో వెంటనే తగినచర్య తీసుకోవాలని ఆరంగంలోని నాయకుల ఆందోళన హెచ్చుతూంది.

10-5-43

అఖిలభారత అభ్యుదయ రచయితల మహాసభ


అఖిలభారత అభ్యుదయ రచయితల [illegible] మహాసభ ఈ నెల 22 వ తేదీనుండి 26 వ తేదీ [illegible] బొంబాయిలో జరుగుతుంది.

అభ్యుదయ రచయితల ఉద్యమం 1936 లో ప్రారంభమయింది. అప్పటినుండి ఇది క్రమక్రమంగా వృద్ధిపొందుతూంది. మొన్న మొన్ననే ఆంధ్రదేశంలో కూడా ఈ ఉద్యమం ప్రారంభమయి అభివృద్ధి పొందుతూంది. యువక రచయితలను ఈ ఉద్యమం ఎక్కువగా ఆకర్షిస్తూంది. ముసలితరంవారుకూడా దీనియెడ సానుభూతి చూపుతున్నారు

ఇలాంటి పరిస్థితులలో అఖిలభారత మహాసభ యువకులకు, పెద్దవారికి, ఎన్నో క్రొత్త పోకడలను, నూతనాంశాలను నేర్పగలదు బెంగాల్, హిందీ, ఉర్దూ, మహారాష్ట్రి, గుజరాతి - ఒకటేమిటి, అన్ని భాషల్లోను ప్రఖ్యాతి గాంచిన కవులు, రచయితలు ఆసభకు వస్తున్నారు. 'భారత ప్రజా నాట్యమండలి' వారుకూడా మహాసభతోపాటే తమ ప్రథమ సమావేశాన్ని జరుపుతున్నారు.

అఖిలభారత అధ్యక్షవర్గానికి ఆంధ్రరాష్ట్రం తరపున శ్రీ తాపీ ధర్మారావుగారిని సభ్యులుగా పంపుతున్నారు. ఇంకా కొందరు ప్రతినిధులు వెళ్తున్నారు. వీరుమాత్రమే కాకుండా, ఇతర ఆంధ్రరచయితలు మహాసభకు వెళ్ళవలసిందని ప్రార్థన.

వెళ్ళదలచినవారు శ్రీ చదలవాడ పిచ్చయ్య, కొత్తపేట, తెనాలి—తో ఉత్తరప్రత్యుత్తరాలు జరపండి.



పొట్టకి కూడు - ఇంటికి దీపం

వీటికోసం ప్రజల తహతహ

విశాఖపట్నంలో నిత్యజీవితావసరాల ధరలు యీ మధ్య మరీ విపరీతంగా పెరిగిపోయాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారమే, యుద్ధానికి పూర్వం జీవన ప్రమాణం 100 వుంటే ఇప్పుడు 192 వరకూ పెరిగింది. ఇంత పెరుగుదల రాజధానిలో ఎక్కడా లేదు. తక్కువ రకం బియ్యం రు. 1-2-6 కు 4 శేర్లు అమ్ముతున్నారు. ఇక కిరసనాయిలు విషయం. పట్టణమంతటికీ 6 షాపులున్నాయి. వేలకొద్ది కార్మికులు గంటల తరబడి కిరసనాయిలు షాపులవద్ద నిలబడి, తమ పనులవద్ద హాజరుకాలేకపోతున్నారు. ప్రభుత్వాధికారులు పేద ప్రజలు పడే యీ బాధలు నివారించడానికి ఏట్టి చర్య తీసుకోలేదు.

ఇట్టి పరిస్థితులలో, స్థానిక కమ్యూనిస్టు కమిటీ ప్రజలకు నిత్యజీవితావసరాలు భాగ్యగా లభించేటట్లు ఆందోళన చేస్తోంది. ఏప్రిల్ నెల 7 వ తేదీ మొదలు 30 వ తేదీవరకు 12 వీధి మీటింగులు జరిపింది. వాటికి మొత్తం 1800 మంది హాజరయారు. ఆహార కమిటీల అవశ్యకతను గురించి, వాలంటీర్ దళాల నిర్మాణాన్ని గురించి, ప్రజలకు తెలియజేశారు. ఫలితంగా, 285 మంది వాలంటీర్లు ఆహార కమిటీలకు సహాయం చేయడానికి పేర్లిచ్చారు. వీరిలో [illegible]

[illegible]

వింగు ప్రవేశపెట్టవచ్చునని దాయదారవర్గం సూచించితే, తహసీల్దారు సంతోషంతో అంగీకరించారు. కిరసనాయిలు సప్లయికి లెక్కలు ఎలా తీసుకోవాలో ఒక ఫారం చూపించారు. తాను సబ్ కలెక్టరుతో స్వయంగా మాట్లాడి, ప్రజా సంస్థలకు లైసెన్సులు ఇచ్చేటట్లు ఒప్పించుతానని తెలియజేశారు. వాలంటీర్లు చకచక లెక్కలు తీసుకొంటున్నారు.

లైసెన్సుదారు లొంగక తప్పిందికాదు

బెజవాడ తాలూకాలో గూడెం మాధవరం లైసెన్సుదారు, గ్రామ ప్రజలందరికీ కిరసనాయిలు సమానంగా పోయక, వ్యవసాయ కూలీలకు తక్కువ పోయడం పరిపాటయింది. స్థానిక యువజన సంఘంవారు ఈ అక్రమాన్ని నివారించుటకు లైసెన్సుదారు వద్దకు పోయి, గ్రామస్థులందరికీ సమానంగా కొలవవలసిందని [illegible]

[illegible]

రైతు సంఘపు సహాయం

బెజవాడ తాలూకా రాయనపాడు గ్రామంలో, [illegible]

ప్రజా కోర్కెకు గెలుపు

[illegible]

ఆహార కమిటీల స్థాపన

[illegible] క్రింద జరిగిన సమావేశంలో ఆహార కమిటీ ఎన్నుకోబడింది. దానికి శ్రీ సుబ్బిరెడ్డిగారు అధ్యక్షులు; బట్లి వెంకటరెడ్డిగారు కార్యదర్శి.

24-4-43 వ తేదీని రామసముద్రంలో జరిగిన [illegible]

గ్రామ మునసబు అక్రమ చర్య

[illegible]

ఆహార కమిటీ సాధించిన విజయాలు

బెజవాడ ఆహార కమిటీవారు గత 11 నెలలుగా గావించుతూన్న ఆందోళన ఫలితంగా, 30-4-43 వ తేదీని యీ క్రింది కోర్కెలకు సబ్ కలెక్టరు అంగీకరించారు. కార్డు పద్ధతిని (మిగతా 7 వ పేజీలో)

రైతులోకం

మొన్న కృష్ణాజిల్లా రైతు మహాసభ ముగిసిన తరువాత కొందరు కామ్రేడ్లు తమ ప్రాంతాలకు తిరిగి వచ్చారు. [illegible]

మరికొన్ని రోజులాగితే ఆ చేను వంటకు వస్తుంది; సుమారు 40 బస్తాల ధాన్యం లభిస్తుంది. యిట్ల కత్తాలు గోల చెప్పతరంకాదు. ఇప్పు దావంటనంతా మట్టిపాలుచేసిన ఇలాంటి అధికారుల నేమనాలి? [illegible]

[illegible]

పారేదికాదు. దీనివల్ల కొంతపాలం ఈనే స్థితికివస్తే మరికొంత గింజ పాలు పోసుకొనే దశలో వుంది. ఈ విధంగా ఉండడం రైతుకెంతమాత్రం శ్రేయస్కరంకాదు. మరి రెండో పంట వేయించమని అధికారులు చెప్పడం ప్రభుత్వ మెహర్బాని కోసమా? ఇన్నాళ్ళు పడిన కష్టం, ఖర్చుపెట్టిన సొమ్ము (యీ 15 70 రూపాయిలు) బూడిదలో పోసిన పన్నీరు కావలసిందేనా? ప్రభుత్వం వెంటనే ఈ విషయం ఆలోచించాలి.

భీమవరం తాలూకాలో

[illegible]

కరువు నివారణకు ఇదేనా మార్గం ?

[illegible]

పేడకి రెండో పంట, నీటికి ...

[illegible]

ఆత్మకూరు తాలూకా రైతు సభ

[illegible]

కరువు నివారణ సంఘం

[illegible]

శాశ్వతంగా బ్రతికే గోధుమ పైరు

ఈవినింగ్ స్టాండర్డు పత్రిక మాస్కో విలేఖరి ఈ క్రింది విధంగా వ్రాస్తున్నారు.

"ఈ మధ్యనే కామ్రేడ్ నికోలా టిట్సిన్ అనే సుప్రసిద్ధ సోవియట్ వ్యవసాయశాస్త్ర పరిశోధకునికి [illegible]

[illegible]

ఇవీ - అవీ

బెజవాడ తాలూకా, ప్రొద్దుటూరు యువజనసంఘంవారు, యువజనసంఘ నిధికై వివాళంగా వచ్చిన సిగరెట్ కేసు, టాన్యా పుస్తకం, గుండీ, పెన్ను, మసి బుడ్డి, మొదలయిన వస్తువుల్ని పాట పెట్టారు [illegible]

దివి తాలూకా కమ్యూనిస్టు కమిటీ మహాసభ

దివి తాలూకా కమ్యూనిస్టు కమిటీ మహాసభ ఏప్రిల్ 18, 19, 20 తారీఖుల్లో, పల్లవల్లిలో జరిగింది. కామ్రేడ్ కె. రాజగోపాలరావు అధ్యక్షత వహించారు. [illegible]

[illegible]

కొండపల్లి కమ్యూనిస్టుల కృషి

[illegible]

పొన్నెకల్లులో కలరా వ్యాపించింది. వెంటనే స్థానిక కమ్యూనిస్టులు ఆరోగ్య పద్ధతుల్ని గురించి ప్రచారం చేశారు. ఆరోగ్యశాఖద్వారా కలరా నివారణకు పూర్తి బందోబస్తు చేశారు. కలరా ఇంజక్షన్లంటే భయపడుతున్న ప్రజలకు నచ్చచెప్పి కలరానివారణకై తీవ్రకృషి చేశారు.

రాయలసీమ కరువునిధికి బాలసంఘాల కృషి

నర్సాయపాలెంలో బాలసంఘం సభ్యులు పాటలు, బుర్రకథలూ, ఉపన్యాసాలూ, ఆటలూ, డ్రిల్లూ, [illegible]

గూడూరు మైకా కార్మికుల సాధారణ సభ్యుల సభ

గూడూరు డివిజను మైకాపనివారల జనరల్‌బాడీ మీటింగు 11–4–43 న జరిగింది యూనియన్ [illegible]

[illegible] మరో కార్మికునికి చేతివ్రేళ్లు తెగిపోయాయి. ఆ కార్మికులకు యజమానులు కాంపెన్‌సేషన్ ఇవ్వాలని గూడూరు డివిజన్ మైకా వర్కర్ల యూనియన్‌వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

[illegible] దరలు విపరీతంగా పెరిగిన ఈరోజుల్లో పనివారల కూలీ కనీసం నూటికి యాభై చొప్పునైనా పెంచాలని, ఇకమీదట దరలు హెచ్చుతున్నకొలదీ కూలీ హెచ్చించాలని కోరారు. పనివారలకు మరుగుదొడ్డి సౌకర్యాలేర్పాటుచేయాలన్నారు.

గనిలో ప్రమాదాలు

[illegible]

స్కూళ్లను మూసేయవద్దు

కృష్ణాజిల్లాలో వందలకొలది ప్రజల విజ్ఞప్తి!

[illegible] కృష్ణాజిల్లాలో అన్ని స్కూళ్లలోనూ, 4, 6 తరగతులు ఎత్తివేస్తున్నారు. [illegible] మిడిల్‌స్కూళ్లను మూసేస్తున్నారు.

[illegible] ఎత్తివేయ కూడదని, ఇదుల్ల ప్రజలు [illegible] సాగించాలని, [illegible] 800 మంది [illegible] వ్రజలు [illegible] చేశారు.

[illegible] మే 25 వ తారీఖులోగా మహజర్లను జిల్లామహిళా సంఘ కార్యాలయానికి అందజేయండి," అని కృష్ణాజిల్లా మహిళాసంఘ కార్యదర్శిని వెల్లంకి అన్నపూర్ణమ్మగారు తెలియజేస్తున్నారు.

హిందూలా సవరణపై తీవ్రాందోళన చేయండి

[illegible]

పెళ్లి కట్నాలు

★

[illegible] శ్రీ స్వరాజ్యలక్ష్మి, [illegible] ఏప్రిల్ 26 వ తారీఖున వివాహం జరిగింది. వివాహసందర్భంలో శ్రీమతి స్వరాజ్యలక్ష్మి కమ్యూనిస్టు పార్టీకి [illegible], రాయలసీమ కరువు నిధికి [illegible], దేశోద్ధారక పఠనమందిరానికి పదిరూపాయలూ, రైతు సంఘానికి 15 రూపాయలూ, [illegible] 9 రూపాయలూ, విరాళం ఇచ్చారు. [illegible]

[illegible] ప్రజాశక్తికి రెండు రూపాయలూ, కరువునిధికి [illegible] రూపాయలు విరాళ మిచ్చారు.

పోతునూరులో కామ్రేడ్స్ ఒక వివాహసందర్భంలో 9 రూపాయలు కరువునిధికి వసూలుచేశారు.

దండగర్రలో మద్ది రాములుగారు తన వివాహ సందర్భంలో పార్టీకి 5 రూపాయల విరాళం ఇచ్చారు.

చిత్తూరుజిల్లాలో కామ్రేడ్ అప్పలరాజు వివాహ సమయంలో కరువునిధికి రెండు రూపాయల విరాళం ఇచ్చారు. వధువు జయలక్ష్మి ఒకరూపాయి ఇచ్చింది. పెళ్లిపెద్దల్లో 4-8-0 కరువునిధికి వసూలైంది

[illegible]

లీగ్ - కాంగ్రెస్ ఐక్యత

నర్సారావుపేట (గుంటూరు జిల్లా) లో ప్రజల [illegible]

[illegible] కనువైన సమయాలలో దుకాణాలు తెరువబడ్డంలేదు. జనసమ్మర్దంవల్ల చాలామందికి గింజ అందటంలేదు. పనివారు తమ పనులు మానుకొని అంగళ్ళవద్ద కాలహరణం చేయవలసి వస్తోంది. చౌకడిపోలను నడిపే షావుకార్లు చీట్ల పద్ధతిని ప్రవేశపెట్టి, తమ అనుకూలురకు మాత్రమే చీట్లు యిస్తున్నారు. ఈ పరిస్థితిని పోగొట్టాలనీ, జొన్నలు రూపాయకు 4 మానికెల చొప్పున ప్రజలందరికీ లభ్యమయేలాగు చేయవలసిందనీ, డిపోలవద్ద వాలంటీర్ల కృషికి పోలీసులు అడ్డురాకుండా చేయాలనీ, కోరుతూ శ్రీ రాజ్య [illegible]

[illegible]

వివిధ ప్రాంతాల్లో మహిళా ప్రచారం

★

తూర్పుగోదావరిజిల్లా మండపేటపేటలో, కామ్రేడ్స్ వి. జగదాంబ, యం. సీతాదేవిగార్లు ఏప్రిల్ 21 వ తేదీ [illegible]

[illegible]

ఆకలి, ఆత్మహత్య, అవినీతి

రాయలసీమలో నేటి పరిస్థితి

— కామ్రేడ్ నండూరి ప్రసాదరావు

ఏ న్నన్న దైనా తిండికోసం దేవులాడావా? ఆకలి తాళ లేక, నలుగురుబిడ్డలతో 'కూలిపని చూపిం చండి' అని కాళ్లపడగా, ఆకర్కశహృదయుడు 'ఛీ. పో' అని అన్నగా, భగ్నహృదయంతో తిరిగిపోయావా? వస్తులు పడి పడి, చివరకి త అన్నం దొరుకుతే తిని, [illegible] విధివిన అభాగ్యుణ్ణి ఎన్న [illegible] ఒక్కసారిగా 50 మంది పిల్లలు అన్నంలేక, తల్లులదగ్గరకైనా వెళ్లలేక, ఏడుస్తూ వెళ్ళి పోవటం ఎన్నడైనా విన్నావా?

నేడు రాయలసీమలో ఈ భయానక దృశ్యాలన్నీ చూడగలవు.

రాయలసీమలో—మన తెలుగుదేశంలో, కలియుగపు [illegible] చివరివాడని కీర్తిపొందిన శ్రీకృష్ణదే వరాయల జన్మభూమిలో, నేడు కరువు దేవత గజ్జెలు కట్టుకొని నాట్యం చేస్తోంది. కుంభకర్ణ నిద్రపోయేటి ప్రభుత్వమే దీన్ని గుర్తించి, బిచ్చగాడికి ఎంగిలిమెతు కులు విదిలించినట్లుగా, అక్కడక్కడా కరువు పనులు పెట్టింది. అదే మహాభాగ్యమని, కూటికి మొగంవాచిన వేలాది జనం ఆ కరువు పనులలో చేరుతున్నారు. కరు వుకు పేరుపెట్టింది బళ్ళారిజిల్లా. అసలు కరువుదేవత పుట్టి, పెరిగింది అక్కడ. ఆజిల్లాలో హోసూరు క్యాంపులో సుమారు 8000; గంగవరం క్యాంపులో 16000; [illegible] క్యాంపులో 6000; అన్నిక్యాంపు లలోనూ వేలసంఖ్యలో ఈఅన్నాతురులైన అభాగ్యులు [illegible]. వీరి గతి ఎలా వుందో చూదాం.

క్యాంపులలో అగచాట్లు

గంగవరం క్యాంపులో ఒకముస్లిం పనిచేస్తూవుండే వాడు. అతనికి వచ్చే రోజుకూలి 0-2-6 డబ్బులు, 55 తులాల ధాన్యం. ఈగొప్ప ఆదాయంతో తనూ, తన [illegible] బిడ్డలూ పొట్టపోసుకోలేక, తుంగభద్రా నదిమధ్యలో [illegible] పెట్టుకోమని - వేడారు. నదిలో [illegible] వల్లరూ కలిసి లాక్కొచ్చారు.

[illegible] క్యాంపు కూడా బళ్ళారి జిల్లాలోదే. 7-4-43 రాత్రి పెద్దగాలివాన వచ్చి, పందిళ్ళన్నీ ఎగిరి పోయాయి. దగ్గరనున్న [illegible] కూలిఉపోతుం డగా దోవలోని ఏరు పొర్లివచ్చింది. దాన్ని దాటుతుం డగా 7గురు పిల్లలు కొట్టుకుపోయారు. అతి కష్టం మీద [illegible] గురిని బయటికి తీశారు. కాని, 12 సంవత్స రాల ఆడపిల్లమాత్రం, మళ్ళీ మళ్ళీ కరువు క్యాంపుల వద్ద పని చెయ్యవలసిన అవసరం లేకుండా, ఈలోకాన్ని విడిచింది.

ఈగాలివానకే ఈక్యాంపులోని భోజనశాల (చాలా పెద్ద పేరు!) అంతరిక్షానికి ఎగిరిపోయింది. మరునాడు పిల్లలకు ఏకాదశి!

కర్నూలుజిల్లా 'వి. అగ్రహారం' క్యాంపులో సుమారు 8000 మంది పని చేస్తున్నారు. రోడ్డుపని. [illegible] మైళ్ళ నుండి రోజూ కూలీలు రావాలి. తాగ [illegible] మురికిగుంటలో నీళ్ళే అమృత [illegible] అవుతున్నాయి. పాకలులేవు. పందిళ్ళు లేవు. నెత్తికాలి, కాళ్ళుకాలి. కట్టుకొనేగుడ్డలు కాళ్ళ [illegible] చేసుకొని పనిచేస్తున్నారు. ఆ స్వామిభక్తి [illegible] అంతటితో ఆగాయా వీరి "కరువుపని [illegible]" [illegible]: 31-3-43 వ దిబ్బ తవ్వుతుండగా మీదపట్టి పడి ముగ్గురు చనిపోయారు. మట్టిక్రింద [illegible] గంటలకు గాని ఏపుణ్యాత్ముడూ వారిని పైకి తీయలేదు. యజమాని సేవలోనే ప్రాణాలు విడిచారు గదా, మరణపరిహారం (అంటే దినవారాలకయ్యే ఖర్చు) ఇవ్వరా అని అడవిపోయిన వారి కొడుకులడి గితే, హార్డి ఆఫీసరు ఆగ్రహంతెంచి, "జాగ్రత్త, పనిలో నుంచి వెళ్ళగొట్టుతాను"ని బెదరించారు. కూలీనష్టపరి హారం చట్టాలు ఎన్నివుంటే మాత్రం ఏం ప్రయోజనం [illegible]!

మామూలుగా అన్ని క్యాంపులలోనూ 12-1 గం టలమధ్య ఒక చిన్న జొన్నముద్ద పిల్లలకు పడేస్తారు. (పిల్లలంటే 12 సం॥ల లోపు వాళ్ళు అందరూ కాదు [illegible]) పెద్దవాళ్ళం, మనమే శాస్త్ర పొద్దెక్కితే గిల గిల లాడుతాం; పసిపిల్లలా పడిటూమువరకూ, ఒక్క ముద్దకై ఆగగల్గేది! కొందరు ఆకలికాగలేక, దగ్గర నున్న మురికినీళ్ళు తాగి, స్పృహతప్పి పడిపోతూ వుంటారు. వి. అగ్రహారం క్యాంపువద్ద యిలా మొత్తం 4 గురు పిల్లలు చనిపోయారు.

కదిరెళ్ళ క్యాంపుకూడా కర్నూలు జిల్లాలోదే. ఒక స్త్రీ. 4 గురు బిడ్డల్ని వెంట వేసుకొని. ఒకరోజున పన్కి ఏజంటువద్దకు వచ్చింది. తనభర్త సంపాదించే 0-4-0 డబ్బులతో తమ 6 గురి ప్రాణాలు గడవ వన్నది. 'నాకూ పని చూపించండి, చేస్తాను' అని భర్త కూడా వచ్చి బ్రతిమాలాడు. ఆ ఇల్లాలు పాపం 4 గురు బిడ్డలతోనూ, ఆ పన్కి ఏజంటు కాళ్ళ మీద పడింది. కాని, "కఠినచిత్తుని మనసు కరి గింపగారాదు" అని వేమన చెప్పనే చెప్పాడు గదా! (వేమన రాయలసీమవాడు. బహుశా అతని కాలంలో కూడా కరువుపనులను చూసే చెప్పా దేమో అపద్యం!) ఆయిల్లాలు మాత్రం కూలిపనికి నోచుకోలేదు. 22-4-43 వ 50 మంది పిల్లలకు ముద్ద మిగలనేలేదు. పాపం వాళ్ళు చంటిపిల్లల్ని చంకలో ఎత్తుకొని, పడిగాపులు కాచుకొని, ముద్ద దొరకక, పనులుచేస్తున్న తల్లుల దగ్గరకైనా పోవు టకు వీలులేక, తిరిగి వెళ్ళిపోయారు.

కరువు ఫలితాలు

ఒకనాడు పేయిస్, మ్యాకిజ్, అబ్దుల్ రజాక్, మున్నగు విదేశీయప్రజలచే "పాలుపొంగెడి భాగ్య సీమ" అని స్తుతింపబడ్డ రాయలసీమ గతి ఈనాడిట్లు న్నది. మార్చిలో జరిగిన రాష్ట్ర రైతు [illegible] సభలో కామ్రేడ్స్ సదాశివన్, నరసింహారెడ్డి, తమ ప్రాంతాల కరువునుగూర్చి చెప్పినప్పుడే ఈ కరువును గూర్చి కొద్దిగా తెలియవచ్చింది. వారు కరువునివారణ కేంద్రా లవద్ద కూలీల కష్టనివారణకై పనిచేయుటకు వర్కర్లను పంపమని అడుగగానే అంగీకరించింది, రాష్ట్ర రైతు సంఘం. కాని నేడువచ్చిన రిపోర్టులను చూస్తే, క్యాంపు లలో కూలీకష్టాల నివారణయేకాదు, రాయలసీమ ప్రజానీకానికంతా సాయపడవలెనను కర్తవ్యం స్పష్ట పడుతూంది.

ఈ కరువు పరిణామేమిటి? తిండిలేక చావటం, ఆత్మహత్యలు చేసుకోవటమేనా? కాదు. ప్రజల మనోధైర్యమే అడుగంటిపోతుంది. వారిలో అవినీతి ప్రబలుతోంది. ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం పంపిన వలంటీర్లను చూసి ప్రజలు భయపడిపోతున్నారు "సైన్యంలోకి లాక్కుపోటానికి వచ్చార్రా బాబూ" అనుకుంటూ వీరి వద్దకు రావటానికే జంకుతున్నారు. మాతృదేశాన్ని రక్షించుకోవడానికై తయారు కావల సిన ఈ ప్రజలు, సైన్యమంటే ఇంత బెదరటం ఎం దుకు? కారణం స్పష్టమే. ఈ ప్రభుత్వం కరువు నివారణకై పూర్తిగా సాయపడి, ప్రజల మన్ననలను పొందలేకపోతూంది. కైరుప్పు, గంగవరం, మున్నగు క్యాంపుల చార్జిఆఫీసర్లలోటి మంచివారు కొంతమంది వుండవచ్చు; ఉద్యోగులు తమకు చేతనైనంత సాయ పడవచ్చు. కాని ప్రభుత్వం పెద్ద ఎత్తున పూనుకొనక పోతే, ఎంతమంది ఆఫీసర్లు ఏమిచేయగలరు? కూలి డబ్బులు గిట్టితే మాత్రం గింజలవల్లయ ప్రభుత్వం చేయకపోతే, ఏంతిని బ్రతుకగలరు ఈ ప్రజలు!

రైతు వర్కర్ల కృషి

ఇంతవరకూ 23 గురు వలంటీర్లను, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం తరపున, రాయలసీమకుపంపాము. వారు ఎన్నో శ్రమలకోర్చి, తిండితిప్పలు లేకపోయినా, ఆఫీ సర్లు ఎన్ని ఆటంకాలు కల్పించినా, కరువు పనుల కూలీల కష్టనివారణకై ప్రయత్నాలు చేస్తున్నారు. వీరు అడవినుండి కట్టెలు తెచ్చుకొని, ఊరి బావినుండి నీళ్ళు తెచ్చుకొని, ఎవరిదో ధనో [illegible] ఉడక బెట్టుకొని తింటూ, పగలనక, రాత్రనక పనిచేస్తూ వుంటే, వీరి వెంట ఎప్పుడూ పోలీసు నిఘా. 600 మంది కూలీలను సబ్‌డివిజనల్ ఆఫీసరువద్దకు రాయ బారం తీసుకువెళ్ళినందుకు (మిగతా 6 వ పేజీలో)

"మేడే" ఉత్సవాలు

మే 1 వ తేదీ అంతర్జాతీయ కార్మిక వర్గాని కొక పర్వదినం; ప్రపంచ పీడిత ప్రజానీకానికొక ఆశా రేఖ. ప్రతి సంవత్సరం కార్మికులు తాము సాధించిన విజయాలేవో పర్యాలోకించుకుని, వచ్చే సంవత్సరం నిర్వహించవలసిన విధులేవో, ఆలోచన తెలుసు కుంటారు.

ఈనాడు ప్రపంచాధిపత్యంకొరకు పెనుగులాడే ఫాసి జాన్ని నాశనంచేసే నిమిత్తం ప్రపంచ ప్రజలందరిపై ఒక బాధ్యత పడినది; అందులో కార్మికవర్గంమీద పడింది. ఎందువల్లనంటే, ఫాసిజం ఒక్క కార్మికవర్గా నికి మాత్రమే కాకుండా, ప్రపంచప్రజలందరికీ భయం కరమైన మహామారి. దీన్ని సమూలంగా నాశనం చేయడం ప్రతి స్వాతంత్ర్యప్రియుని కర్తవ్యం.

ఆంధ్రదేశమందలి వివిధ జిల్లాలలో "మేడే" యీక్రింది ప్రకారాలలో జరుపబడింది.

విశాఖపట్నం జిల్లా

విశాఖపట్నంలో సాయంత్రం 5 గంటలకు, 30 మంది వాలంటీర్లతో పార్టీ ఆఫీసునుండి ఊరేగింపు. సాయంత్రం 6 గంటలకు బస్సు స్టాండువద్ద బహిరంగ సభ. జరిగాయి. కామ్రేడ్ జొన్నలగడ్డ రామలింగయ్య సభలో ఉపన్యసించాడు. ఫాసిజాన్ని జయప్ర దంగా ఎదుర్కొనేటందుకు ప్రజా ప్రతినిధులతో గూడిన జాతీయప్రభుత్వం అవసరం కాబట్టి, కాంగ్రెస్ నాయకుల్ని వెంటనే విడుదలచేయవలెనిందనీ; ఆహార పదార్థాల కరువువల్ల అరాజకం—అల్లకల్లోలం వ్యాపించి జపాన్ ఏజంట్లకు సహాయకరం అవుతుంది కాబట్టి, ఈసమస్యలు పరిష్కరించడానికి చొరవచేసుకొని వీరి [illegible] కోరుతూ సభలో తీర్మానింపబడింది.

తూర్పుగోదావరి

కాకినాడ ట్రేడ్‌యూనియన్ కౌన్సిలు, సిటీకమ్యూ నిస్టుకమిటీవారు, "మేడే" జరుపుకొనే నిమిత్తం బహి రంగసభకు అనుమతి కోరుతూ జిల్లాకలెక్టరుకు వ్రాశారు. కాని, దేశరక్షణకు యిది భంగకరంకాబట్టి వీల్లేదని డిఫెన్సుచట్టం 56 వ నిబంధనక్రింద నిషే ధిస్తూ కలెక్టరు జవాబిచ్చారు. ఈ జవాబుతో కామ్రేడ్లు నిరుత్సాహపడలేదు. ఆ సాయంత్రం, రాత్రి, నాలుగు పేటలలో కార్మికుల్ని సమావేశపరచి "మేడే" యొక్క ప్రాముఖ్యతను గుర్తించి తెలియ జేశారు.

రాజమండ్రిలో కూడా యిలాగే ఊరేగింపులూ— బహిరంగసభలూ నిషేధించబడ్డాయి. కార్మికుల మధ్య పనిచేస్తున్న నలుగురు కమ్యూనిస్టుల్ని అరెస్టుచేసి, కొంతసేపయాక వదిలిపెట్టారు. ఆ రాత్రి పార్టీ ఆఫీసుకు, స్థానిక యువజనసంఘ కార్యాలయానికి, పోలీసులు వెళ్ళి సోదాచేశారు. ఇన్ని నిర్బంధాలు పెట్టినా, కార్మికులు—యువకులు గ్రూపుసమావేశాలు జరిపి, "మేడే" సందేశాన్ని గురించి ప్రచారంచేశారు. పార్టీకి రు. 6 విరాళాలు వసూలుచేశారు.

చామర్లకోట, పెద్దాపురం, ఉండూరు, గ్రామాలలో కమ్యూనిస్టులు, యువకులు ఇంటింటికి వెళ్ళి, ప్రచా రం గావించారు.

ర్యాలిలో కామ్రేడ్ జి. వెంకట్రాజు అధ్యక్షత క్రింద బహిరంగసభ జరిగింది. సభకు 200 మంది ప్రజలు హాజరయ్యారు.

పశ్చిమగోదావరి

వితమర్రు గ్రామంలో గ్రామకమ్యూనిస్టు కమిటీ, గ్రామ రైతుసంఘాల యాజమాన్యాన బహిరంగసభ జరిగింది. సభకు సంజంగి సాపినాయుడుగారు అధ్య క్షత వహించారు. కామ్రేడ్ అశ్వినీకుమారదత్తు ఉప న్యసించాడు.

చింతలపూడి గ్రామంలో జరిగిన బహిరంగసభకు కామ్రేడ్ వగదాల కృష్ణమూర్తి అధ్యక్షుడు. కామ్రేడ్ వీరవెంకయ్య ఉపన్యాసకుడు.

బెజవాడలో సిటీకమ్యూనిస్టు కమిటీ, ఎం. ఎస్. ఎం. రైల్వే ఎంప్లాయీస్ యూనియన్, [illegible] 8 కార్మిక సంస్థలు, యువజనసంఘం, మహిళా సంఘం, కలిసి "మేడే" జరిపారు. సాయంత్రం 350 మంది పురుషులు, 100 మంది స్త్రీలు, కలిసి ఊరేగింపు జరిపారు. గాంధీ పార్కులో జరిగిన బహిరంగ సభకు కామ్రేడ్ ఎం. బసవపున్నయ్య అధ్యక్షుడు. కామ్రేడ్స్ పోతరాజు, టి. వెంకటేశ్వర రావు, "మేడే" ప్రాధాన్యతను వివరిస్తూ ఉపన్య సించారు.

గుంటూరు జిల్లా

తెనాలిలో సాయంత్రం గం 6 లకు సుమారు 100 మంది కార్మికులతో ఊరేగింపు. గం 7 లకు 300 మంది కార్మికుల యెదుట కామ్రేడ్ పదలవార పిచ్చ య్యచే జెండా ప్రతిష్ఠాపన, జరిగాయి. బహిరంగసభకు కామ్రేడ్ ఎల్. బాలగంగాధరరావు అధ్యక్షుడు. ఉప న్యాసకులు కామ్రేడ్స్ శెంట్రోలు సుబ్బారావు, రాములు, అమ్మయ్య, సి. కె. రావు, గారలు.

కొరిటెపాడులో కామ్రేడ్ కొల్లా వెంకయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. కామ్రేడ్ వావి లాల గోపాలకృష్ణయ్యగారు సభలో ఉపన్యసించారు.

కొమ్మూరులో జరిగిన బహిరంగ సభకు వేముల పీటరుగారు అధ్యక్షులు, కామ్రేడ్ వెంకటప్పలరాజు ఉపన్యాసకుడు.

కొల్లిపర, దావులూరు, తూములూరు, గ్రామాల నుండి 100 మంది వ్యవసాయకూలీలు [illegible]తో వచ్చి, కొల్లిపరలో సమావేశమయారు. కాటోతు రామ స్వామిగారు ఎర్రజెండా నెగురవేశారు. సాయంత్రం గం 7 లకు జరిగిన బహిరంగసభకు—100 మంది రైతులు - కూలీలు హాజరయారు. కామ్రేడ్ మల్లిఖా ర్జునశర్మ ఆహారసమస్యను దేశరక్షణకు గల సంబం ధాన్ని వివరించుతూ ఉపన్యసించాడు.

నరసాయపాలెంలో జరిగిన సభకు సుమారు 600 మంది పురుషులు, 100 మంది స్త్రీలు హాజరయారు. కామ్రేడ్ మాటూరి [illegible] సభకు అధ్యక్షుడు. కామ్రేడ్ శ్రీకృష్ణ "మేడే" ప్రాము ఖ్యతను గురించి, కమ్యూనిస్టుపార్టీ అవలంబిస్తూన్న పంథానుగురించి, ఉపన్యసించారు.

నెల్లూరు జిల్లా

బిట్రగుంటలో ఎం. ఎస్. ఎం. రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ యాజమాన్యాన సాయంత్రం పెద్ద ఊరేగింపు, బహిరంగసభ, జరిగాయి. సభకు కామ్రేడ్ సుబ్రహ్మణ్యం అధ్యక్షుడు కామ్రేడ్స్ శివరామశర్మ, వెంకయ్య, ఎ. వి. కృష్ణయ్య, గారలు రైల్వేకార్మికుల యిబ్బందుల్ని గురించి ఉపన్యసించారు.

ఇందుకూరులో స్థానిక కమ్యూనిస్టులు 10 వీధి మీటింగులు జరిపి, "మేడే" సందేశాన్ని ప్రజలకు తెలియజేశారు.

అనంతపూర్ జిల్లా

ఉరవకొండలో, పార్టీ ఆఫీసువద్ద జరిగిన సమా వేశంలో కామ్రేడ్ లక్ష్మీనారాయణ "మేడే"ను గురించి ఉపన్యసించాడు.

నైజాం

హైదరాబాద్‌లో సుమారు 2,000 మంది కార్మి కులు "మేడే" ఉత్సవాన్ని జయప్రదంగా జరిపారు. కామ్రేడ్ మఖ్దూం ఉపన్యాసంతో సభ ప్రారంభ మయింది. కార్మికనాయకుడైన శ్రీ రాఘవేంద్రరావు, గారు కార్మికులు ఆహారం కొరకు పడే అవస్థను వర్ణించి, కార్మికులు ఐక్యతతో పనిచేయాలని హెచ్చ రించారు. నిజాంరైల్వే కార్మికసంఘంయొక్క ప్రధాన కార్యదర్శి శ్రీరామచంద్రరావుగారు చొరవచేసుకొనవల రాన్నిగూర్చి ఉపన్యసించారు.

Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet Bezwada.

END OF ISSUE